
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
శనివారం 22 నవంబరు 2025

శిక్షణ డిప్యూటీ కలెక్టర్‌గా అపూర్వ



● అభినందించిన కలెక్టర్ అనుదీప్

ఖమ్మం కలెక్టరేట్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లాకు డిప్యూటీ కలెక్టర్‌గా శిక్షణ కోసం ఎం. అపూర్వను నియమించారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఖమ్మంకు చేరుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. అపూర్వను కలెక్టర్ అభినందించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రభుత్వ పథకాలను సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆయన సూచించారు.

ఏకగ్రీవంతోనే పల్లెల సమగ్రాభివృద్ధి

- ఏకగ్రీవ పంచాయతీలకు రూ.10లక్షల ప్రభుత్వ ప్రోత్సాహకం
- ఇంటింటికీ బొట్టు పెట్టి.. ఉచిత చీరల పంపిణీ
- పామాయిల్ సాగుతోనే రైతులు ఆర్థికంగా బలోపేతం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వీవీ పాలెంలో విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన



విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి తుమ్మల

రఘునాథపాలెం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): రానున్న గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రజాప్రతినిధులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారా ద్వారా పల్లెలు సమగ్రాభివృద్ధి జరుగుతాయని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏకగ్రీవ పంచాయతీలకు రూ.10లక్షల ప్రోత్సాహకం అందిస్తుందన్నారు. శుక్రవారం జిల్లాలోని రఘునాథపాలెం మండలం వీ వెంకటాయపాలెంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం విద్యుత్ అవసరాల మేరకు 33 విద్యుత్ ఉపకేంద్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా.. గ్రామ పంచాయతీల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవంగా అభ్యర్థులను ఆమోదించేందుకు పల్లెల్లో సానుకూలంగా మాట్లాడుకోవాలని, మంచోళ్లను ఏకగ్రీవంగా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పంపిణీ చేస్తున్న ఉచిత చీరలను ఐకేపీ, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఆ కుటుంబంలోని మహిళలకు బొట్టుపెట్టి ఉచిత చీరలను పంపిణీ చేయాలన్నారు. రెండు రోజుల్లోనే చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని సూచించారు. మహిళలను ఆర్థికంగా, సామాజికంగా ఆదుకునేందుకు ఆరు గ్యారెంటీ పథకాల్లో మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించామన్నారు. అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీపడొద్దని అధికారులను ఆదేశించారు. పది కాలాల పాటు శాశ్వతంగా ఉండాలన్నారు. పకడ్బందీగా పనులు చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. రహదారుల విస్తరణ ద్వారా పల్లెల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. వీవీ పాలెంలో సమీకృత కలెక్టరేట్ నిర్మాణంతో (మిగతా 6వ పేజీలో)



త్వరలోనే 'పంచాయతీ' ఎన్నికల దృష్ట్యా.. పల్లె రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఉమ్మడి జిల్లాలోని గ్రామాల్లో ఇప్పటి నుంచే రాజకీయ సందడి నెలకొంది. వ్యూహ ప్రతివ్యూహాల్లో పార్టీల నాయకులు నిమగ్నమయ్యారు. మరోవైపు.. రిజర్వేషన్ల ఖరారు కోసం అధికారుల కసరత్తు ప్రారంభించారు. గతంలో షెడ్యూల్ ఇచ్చి కోర్టు నిర్ణయంతో నిలిచి పోయిన గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియకు ప్రభుత్వం మళ్లీ సిద్ధం కావడంతో.. జిల్లా రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటనలు చేస్తూ.. పంచాయతీ ఎన్నికలకు కేడర్‌ను సిద్ధంచేస్తున్నారు. ఏకగ్రీవం చేసి నిధులు పొందాలంటూ సూచనలు సాగిస్తున్నారు. మరోవైపు అధికార యంత్రాంగం రిజర్వేషన్ల ప్రక్రియకు సన్నాహాలు చేపట్టింది. గ్రామ పంచాయతీల్లో 50శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. దీంతో రిజర్వేషన్ల అధికార ప్రకటన కోసం ఆశావహుల్లో రాజకీయ పార్టీల్లో ఉత్కంఠ నెలకొంది. గతంలో జరిగిన రిజర్వేషన్ల ప్రక్రియలో మార్పులు చోటు చేసుకోనున్నాయి. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు 42శాతంతో చేసినందు వల్ల జనరల్ కోటా తగ్గగా.. ఈసారి జనరల్ కోటా పంచాయతీల్లో గతంలో కంటే పెరగనుంది.

వేడెక్కిన పల్లెలు

పంచాయతీ పోరుకు సై!

- 'పంచాయతీ' ఎన్నికలతో గ్రామాల్లో రాజకీయ సందడి
- ఇప్పటినుంచే వ్యూహ ప్రతివ్యూహాల్లో పార్టీల నాయకులు
- రిజర్వేషన్ల ఖరారు కోసం అధికారుల కసరత్తు

■ ఖమ్మం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ఖమ్మం జిల్లాలో మొత్తం 571గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, 5214 వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. జిల్లాలో మొత్తం 802690 మంది ఓటర్లు ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 471గ్రామపంచాయతీల సర్పంచ్‌లకు, 4168 వార్డులు.. మొత్తం 6,69,048మంది ఓటర్లు ఉన్నారు. గతంలో 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కేటాయించగా.. బీసీలకు సమగ్ర కుటుంబ సర్వే జనాభా లెక్కల ఆధారంగా 42శాతం రిజర్వేషన్లు చేశారు. ఈ నోటిఫికేషన్‌కు సుప్రీంకోర్టు బ్రేక్ వేయడంతో 50శాతంరిజర్వేషన్లు మించకుండా ఎన్నికలు జరపాలని కోర్టు సూచించిన విషయం తెలిసిందే. ఈ ప్రక్రియలో భాగంగా ఎస్సీ 15శాతం, ఎస్టీ 6శాతం రిజర్వేషన్లను అలాగే ఉంచి.. బీసీ రిజర్వేషన్‌ను 23 నుంచి 29శాతానికి పెంచి.. మొత్తంగా 50శాతం రిజర్వేషన్లు మించకుండా నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గత నోటిఫికేషన్‌లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కేటాయింపు వల్ల జనరల్ కోటా తగ్గింది. 42నుంచి ఇప్పుడు 29శాతానికి బీసీ రిజర్వేషన్ తగ్గడంతో 50శాతం చట్టపరంగా జనరల్ కోటా రిజరేషన్లు రానున్నాయి. దీంతో జనరల్ కోటాలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు కూడా పోటీ చేసే అవకాశం లభిస్తుంది. గతంలో జనరల్ కోటా తగ్గడంతో ఎస్సీ, ఎస్టీలు జనరల్ కోటాలో పోటీ చేసే అవకాశం కొంత తగ్గింది. ఈసారి అలా కాకుండా జనరల్ స్థానాలు 50శాతం వరకు ఉండడంతో.. బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీలు కూడా పోటీ చేసే అవకాశం లభిస్తుంది. దీంతో ఇటు ఖమ్మం, అటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధికారులు రిజర్వేషన్ల ప్రక్రియపై దృష్టి సారించి రహస్యంగా కసరత్తు చేస్తున్నారు. అయితే ఏజెన్సీలోని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు పూర్తిగా గిరిజనులకు రిజర్వేషన్లు చేసి ఉండాలి. అయితే 50శాతం ఎస్టీలకుగా పోగా.. మిగిలిన 50శాతంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, జనరల్ స్థానాలను నిర్ణయించనున్నారు. రిజర్వేషన్లు అధికారికంగా ప్రకటిస్తే పార్టీలు ఆయా స్థానాలకు తగిన అభ్యర్థులను రంగంలోకి దించే అవకాశం ఉంది. గతంలో బీసీలకు రిజర్వ్ అయిన సీట్లు ఈసారి నోటిఫికేషన్‌లో తగ్గనున్నాయి. దీంతో రిజర్వేషన్ల ప్రక్రియ మార్పు జరిగితే గతంలో ఎన్నికలకు సిద్ధమైన ఆశావహులు ప్రస్తుతం డీలా పడే పరిస్థితి నెలకొననుంది.

రాజకీయ పార్టీల దృష్టి

రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లలో మార్పుచేసి ఎన్నికలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో.. మళ్లీ రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు పంచాయతీ ఎన్నికలపై దృష్టి సారించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. నోటిఫికేషన్ వచ్చేలోపు ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు పూర్తి చేసే పనిలో ఉన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వి.వెంకటాయపాలెంలో పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలని ఏకగ్రీవం చేసుకోవాలని సూచించారు. ఏకగ్రీవ పంచాయతీలకు రూ.10లక్షల పారితోషికంతో పాటు అభివృద్ధికి నిధులు కేటాయిస్తామంటూ భరోసా ఇచ్చారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శనివారం జిల్లాలో పర్యటించనున్నారు. పలు గ్రామాల్లో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయబోతున్నారు. ఇటీవల రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో పర్యటించి.. నిధులు మంజూరైన పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామ పంచాయతీల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు కూడా అభివృద్ధి పనులపై ఫోకస్ పెట్టారు మొత్తమ్మీద షెడ్యూల్ వస్తే పార్టీలు ఎన్నికలకు సై అన్నట్టుగా సన్నద్ధమవుతున్నాయి. గత నెల రోజులుగా స్తబ్ధుగా ఉన్న జిల్లా రాజకీయాలు ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల సమరానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో క్రమంగా వేడెక్కుతున్నాయి.

భట్టి విక్రమార్కుడిలా..

- మధిర-జగ్గయ్యపేట రోడ్డు పూర్తి చేయరూ..
- 20 నెలలైనా కొనసా...గుతున్న రహదారి నిర్మాణం
- 'జగ్గయ్యపేట' అభివృద్ధి పనులదీ ఇదే తీరు 6
- ఉప ముఖ్యమంత్రి భట్టి పైనే స్థానికుల ఆశలు

వనజీవి చరిత్ర..

- ఆస్కార్ అవార్డు వచ్చేలా చిత్రం ఉండాలి
- చిత్ర ప్రారంభోత్సవంలో పలువురు వక్తలు 6
- రామయ్య సతీమణి జానకమ్మకు పెన్షన్ ఇవ్వాలి : సినీ నటుడు బ్రహ్మాజీ
- ఖమ్మంలో ప్రారంభమైన 'వనజీవి రామయ్య' షూటింగ్

లోవోల్టేజీ సమస్య రాకుండా చూడండి

- నిరంతర విద్యుత్ సరఫరాపై దృష్టి సారించండి
- నాణ్యమైన విద్యుత్ సరఫరాకు అదనపు సబ్ స్టేషన్ల ఏర్పాటు
- ట్రాన్స్‌కో సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి



గుండాలలో సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

గుండాల, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : లో వోల్టేజీ సమస్య రాకుండా చర్యలు తీసుకొని గృహాలకు, వ్యవసాయ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరాపై దృష్టి సారించాలని ట్రాన్స్‌కో సీఎండీ వరుణ్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలోని రోళ్లగడ్డ, లింగగూడెం, సాయనపల్లి, ముత్తాపురం, మామకన్ను గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న 'పీఎం జుగా' పనులను పరిశీలించారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని లోవోల్టేజీ విద్యుత్ సమస్యలను రెండు వారాల్లో పరిష్కరించి నాణ్యమైన విద్యుత్‌ను రైతులకు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వరుణ్ రెడ్డి మాట్లాడుతూ.. లోవోల్టేజీ సమస్య రాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కొత్త వ్యవసాయ సర్వీసులకు మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని, వీలైనంత త్వరగా మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని రైతులకు తెలిపారు. వినియోగదారుల అవసరాలు తీర్చడంతో పాటు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరం సరఫరా చేసేందుకు నూతన సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఆళ్లపల్లి మండలంలో వోల్టేజీ సమస్య తలెత్తకుండా సబ్ స్టేషన్‌లో 5 ఎంవీఏ బూస్టర్లను ఏర్పాటు చేశామన్నారు. గుండాల మండలంలోని ముత్తాపురం, సాయనపల్లి సబ్‌స్టేషన్ల స్థల సేకరణ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేసి పనులు ప్రారంభించాలని అధికారులను సీఎండీ వరుణ్ రెడ్డి ఆదేశించారు. అనంతరం గుండాల, మామకన్ను సబ్ స్టేషన్లలోని సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. విద్యుత్ అంతరాయాలను నివారించేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పని చేసి సంస్థకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎండీ వెంట భద్రాద్రి కొత్తగూడెం ఎస్ఈ మహేందర్, డీఈ(టెక్నికల్) అనిల్ కుమార్, డీఈ(ఆపరేషన్స్) రంగస్వామి, డీఈ(ఆపరేషన్స్) ఎన్. క్రిష్ణ, డీఈ(ఆపరేషన్స్) జీవన్ కుమార్, డీఈ (ఎంఆర్టీ)బీ వెంకటేశ్వర్లు, ఏఈ జగదీశ్‌బాబు, సబ్ ఇంజనీర్ షేక్ నజీర్, ఏఎల్ఎంలు రమేష్, రంజిత్, వెంకట్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర కార్మిక మంత్రితో సమావేశమైన బీఎంఎస్ నేతలు

అమల్లోకి నాలుగు లేబర్ కోడ్లు

- గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం
- కేంద్ర కార్మిక శాఖ మంత్రిని కలిసిన బీఎంఎస్ నేతలు

ఇల్లెందు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : గత పదేళ్లుగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తూ కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్న 29 కార్మిక చట్టాలను మారిన కాలమాన పరిస్థితులకు అనుగుణంగా నాలుగు కార్మిక కోడ్లుగా అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి తెస్తూ కేంద్రం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. స్వాతంత్ర్యానికి ముందు తర్వాత రూపొందించిన 29కార్మిక చట్టాలు అనేక సమస్యలతో ముడిపడి ఉన్నందు వల్ల వాటిని నాలుగు కార్మిక కోడ్లుగా విభజిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో వేతనాలు, పారిశ్రామిక సంబంధాలు, సామాజిక భద్రత, రక్షణ ఆరోగ్యం, పని పరిస్థితులు అంశాలతో నాలుగు కోడ్లుగా స్థిరీకరించి నవంబర్ 21 నుంచి అమల్లోకి తెస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మానసిక మాండవియా తనను కలిసిన భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) నేతలకు తెలిపారు. కార్మికుల భద్రతకు ఆరోగ్య సంరక్షణ కార్మికులందరికీ కనీస వేతనం నిర్ణీత రోజున చెల్లింపులు జరపడం, కార్మికులందరికీ నియామక పత్రాలు జారీ చేయడం మహిళా కార్మికులకు (మిగతా 6వ పేజీలో)



భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో అందెశ్రీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఖాసీం, విమలక్క, సోమన్న, విజయ్

విశ్వకవి అందెశ్రీ

- ఆయన జీవితం అన్ని తరాలకు స్ఫూర్తిదాయకం
- ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం
- ఘనంగా విశ్వకవి అందెశ్రీ సంస్మరణ సభ
- హాజరైన విమలక్క, ఏపూరి సోమన్న, నాగన్న, విజయ్

వివరాలు 6లో

వికలాంగుల శాఖకు
రాంగోపాల్‌రెడ్డి బదిలీ

- మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిగా వేల్పుల విజేత
- ఉత్తర్వులు జారీ చేసిన మహిళా శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు
- ముందే చెప్పిన 'ఆంధ్రజ్యోతి'

ఖమ్మంఖానాపురంహవేలి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న కె. రాంగోపాల్ రెడ్డిని తన మాతృశాఖకు బదిలీ చేస్తూ శుక్రవారం ఆ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 1వ తేదీనే 'మాతృశాఖకు రాంగోపాల్ రెడ్డి' అన్న కథనాన్ని 'ఆంధ్రజ్యోతి' ముందే ప్రచురించింది. గతంలో వికలాంగుల సంక్షేమ శాఖలో విధులు నిర్వహించి ఆ తర్వాత ఆ శాఖ మహిళా శిశు సంక్షేమంలో విలీనం కాగా.. ఆయన వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించి ప్రస్తుతం ఖమ్మం డీడబ్ల్యూవోగా విధుల్లో ఉండగా, తిరిగి మాతృశాఖకు బదిలీ అయ్యారు. వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి బదిలీ అయిన వెంటనే ఉద్యోగోన్నతి రానున్నట్లు సమాచారం.

మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిగా వేల్పుల విజేత

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ అధికారిగా నగరంలోని మహిళా ప్రాంగణం అధికారి వేల్పుల విజేతను నియమిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీడబ్ల్యూవోగా విధులు నిర్వర్తించిన సమయంలో సక్రమంగా విధులు నిర్వహించి ఉన్నతాధికారుల మన్ననలు పొందడంతో ప్రస్తుతం ఖమ్మం జిల్లా డీడబ్ల్యూవోగా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. శనివారం ఆమె ఉద్యోగ బాధ్యతలు స్వీకరించనున్నారు.

విషాద యాత్ర

- రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకు మృతి
- భార్య, పెద్ద కుమారుడికి తీవ్ర గాయాలు 7
- దైవదర్శనానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం




మృతులు తండ్రీ కొడుకు వేణు, మహేందర్

ఖమ్మం జిల్లా.. కమ్యూనిస్టుల ఖిల్లా

- సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ప్రజా పోరాటాలకు స్ఫూర్తి కావాలి
- ఆపరేషన్ కగార్‌తో మారణ హోమం
- కమ్యూనిస్టుల ఐక్యతతోనే బీజేపీ ఆగడాలకు అడ్డుకట్ట
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని, ఎమ్మెల్సీ సత్యం



సభలో మాట్లాడుతున్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం టౌన్/ ఇల్లెందు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుల ఖిల్లా అని, కమ్యూనిస్టుల ఐక్యతతో మత చాంధస వాదాన్ని నిలువరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలు పిలుపునిచ్చారు. సీపీఐ శతవసంత ఉత్సవాలను పురస్కరించుకుని నవంబరు 15న జోగులాంబ జిల్లా గద్వాల నుంచి ప్రారంభమైన ప్రచార జాత (మిగతా 6వ పేజీలో)

విపత్తు ప్రణాళిక హ్యాండ్‌బుక్ రూపకల్పన!

ఇండియా హౌస్ బృందం విస్తృత పర్యటన
జీవ వైవిధ్య సంరక్షణ కార్యక్రమాలపై సమగ్ర పరిశీలన
అటవీ శాఖ అధికారి కృష్ణగౌడ్‌తో సమీక్ష సమావేశం


భద్రాద్రి జిల్లాలో సందర్శించిన ఇండియా హౌస్ ప్రతినిధిబృందం

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : జిల్లా విపత్తు కార్యాచరణ ప్రణాళిక హ్యాండ్‌బుక్‌ను శాస్త్రీయ ఆధారాలతో, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా రూపొందించాలని భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఇండియా హౌస్ ప్రతినిధి బృందం శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తృతస్థాయిలో క్షేత్ర పర్యటన నిర్వహించింది. జాహ్నవి. సోనల్ ఘోడ్కే, మురళి (డిప్యూటీ కలెక్టర్)లతో కూడిన ఈ బృందం సహజ వనరులు, పర్యావరణ వ్యవస్థ, అడవి సంరక్షణ, పరిశ్రమల ప్రభావం, వాతావరణ మార్పుల నేపథ్యం వంటి అంశాలను పరిశీలిస్తూ పలు ప్రాంతాలలో ప్రత్యక్ష సమాచారం సేకరించింది. పర్యటనలో భాగంగా ముందుగా సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న నర్సరీలను సందర్శించిన బృందం, గనుల తవ్వకాల వల్ల కోల్పోయిన అడవులను పునరుద్ధరించేందుకు చేపడుతున్న పునర్నిర్వకరణ చర్యలు, శాస్త్రీయ పద్ధతుల్లో పెంచుతున్న వివిధ జాతుల మొక్కలు, పునరావాసం చేసిన గనుల ప్రాంతాల్లో అమలు చేస్తున్న జీవ వైవిధ్యం సంరక్షణ కార్యక్రమాలపై అధికారులు ఇచ్చిన వివరాలను సమగ్రంగా పరిశీలించింది. పర్యావరణ పరిరక్షణ చర్యలలో సింగరేణి సంస్థ చేపడుతున్న నాన్యతా ప్రమాణాలను కూడా బృందం అధ్యయనం చేసింది. తదుపరి కిన్నెరసాని అభయారణ్యం, కిన్నెరసాని డ్యామ్‌ను సందర్శించిన బృందం, అభయారణ్యంలో అరుదైన వృక్షజాతులు, జంతువులు, అడవి సంరక్షణ పథకాలు, అడవుల నరికివేత వల్ల వాతావరణ మార్పులపై పడుతున్న ప్రభావం వంటి అంశాలను అటవీ అధికారులు వివరించారు. కిన్నెరసాని డ్యామ్ వద్ద నీటి నిల్వలు, వరద నియంత్రణ వ్యవస్థ, జలవనరుల నిర్వహణ విధానాలు, డ్యామ్ భద్రతా ప్రమాణాలను బృందం సమీక్షించింది. అటవీ శాఖ అధికారి కృష్ణగౌడ్‌తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలో అడవుల ప్రస్తుత స్థితి, అక్రమ వృక్ష నరికివేత నియంత్రణ చర్యలు, వాతావరణ మార్పులతో సంభవించే సహజ విపత్తుల ప్రభావం, వరదలు, నేల ధూపాన్ని నిరోధించేందుకు చేపట్టాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. మాదారం గ్రామంలోని నాయకపోడు మాస్క్ తయారీ కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా, మాస్క్ తయారీలో వినియోగించే చెక్క మూలాలు, వాటి వల్ల అడవులపై పడే ప్రభావం, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాల అమలు వంటి అంశాలను బృందం సమీక్షించింది. అనంతరం దమ్మపేటలోని ఆయిల్ పామ్ పరిశ్రమను సందర్శించి, ఉత్పత్తి విధానాలు, పరిశ్రమ వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణ చర్యలపై అధికారులు అందించిన వివరాలను అధ్యయనం చేశారు. ఈ విస్తృత క్షేత్ర అధ్యయనంలో బృందం జిల్లాలోని సహజ వనరులు, అటవి వ్యవస్థ, పరిశ్రమల పర్యావరణ ప్రభావం, గ్రామీణ జీవన విధానాలు వంటి పలు కీలక రంగాలపై వివరాలను సేకరించింది. ఈ సమాచారం మొత్తం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మార్గదర్శకంలో రూపుదిద్దుకుంటున్న జిల్లా విపత్తు కార్యాచరణ ప్రణాళిక హ్యాండ్‌బుక్ తయారీలో ప్రధాన ఆధారాలుగా ఉపయోగించబడనున్నాయని అధికారులు తెలిపారు.ఈ పర్యటనలో వివిధ శాఖల శాఖల అధికారులు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్కుడిలా..

మధిర-జగ్గయ్యపేట రోడ్డు పూర్తి చేయరూ..
20 నెలలైనా కొనసా...గుతున్న రహదారి నిర్మాణం
'జగ్గయ్యపేట' అభివృద్ధి పనులదీ ఇదే తీరు..
డిప్యూటీ సీఎం భట్టి పైనే స్థానికుల ఆశలు


అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణం

వైరా, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): తమది ప్రజాప్రభుత్వం, ప్రజారంజిక పాలన అందిస్తున్న ఇందిరమ్మ రాజ్యం, అభివృద్ధి, సంక్షేమపథకాలకు వేలు, లక్షల, కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నామని నిరంతరం ప్రకటనలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో స్వయానా రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రిగా కీలక భూమిక పోషిస్తున్న మల్లు భట్టి విక్రమార్క సొంత మండల కేంద్రమైన వైరాలో రూ.12 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణం 20 నెలలైనా పూర్తికాలేదు. ప్రతినెలా కనీసం మూడునాలుగు సార్లు ఈ రోడ్డుపై నుంచే మధిరకు రాకపోకలు కొనసాగిస్తున్నప్పటికీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయించే విషయంలో భట్టి విక్రమార్క చొరవ చూపించాలని స్థానికులు కోరుతున్నారు. వైరాలోని మధిర-జగ్గయ్యపేట రోడ్డు నిర్మాణ పనులు 20నెలల కిందట చేపట్టినప్పటికీ ఇప్పటి వరకు 30శాతం పనులు పూర్తికాలేదు. త్వరలో ప్రారంభమయ్యే గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వీస్ రోడ్డును అనుసంధానం చేసే కీలకమైన మధిర -జగ్గయ్యపేట రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేసే విషయంలో పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.12 కోట్ల నిధులు మంజూరు

వైరాలోని మధిర- జగ్గయ్యపేట ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణానికి 2023 జూన్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.12 కోట్ల నిధులను మంజూరు చేసింది. వైరాలోని జాతీయ ప్రధాన రహదారిలోని క్రాస్‌రోడ్డు నుంచి ఇందిరమ్మకాలనీ వరకు 1.6కిలోమీటర్ల మేర రెండులైన్ల రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా అభివృద్ధి, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, డ్రెయినేజీ నిర్మాణానికి రూ.12కోట్లు మంజూరయ్యాయి. అయితే సకాలంలో టెండర్ల ప్రక్రియ చేపట్టలేదు. ఈ లోపుగానే అసెంబ్లీ ఎన్నికలు జరగటం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది.

తర్జనభర్జనల అనంతరం రోడ్డు పనులు ప్రారంభం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.12కోట్లతో ఈ రోడ్డు పనులపై కొన్నినెలలపాటు స్తబ్ధత ఏర్పడింది. టెండర్ల ప్రక్రియ నిలిపివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కొంతకాలం మౌఖిక ఆదేశాలు జారీ చేసింది. ఆతర్వాత 2024 ఫిబ్రవరిలో ఈ రోడ్డు నిర్మాణంలో కదలిక వచ్చింది. రోడ్డు నిర్మాణానికి ముందే ఈఏమాత్రం అవసరం లేకపోయినా ఆర్అండ్‌బీ అధికారులతో ఒక కలప వ్యాపారి మిలాఖత్ అయి రోడ్డుకు రెండువైపులా ఉన్న దశాబ్ధల నుంచి ఏపుగా పెరిగిన రూ.లక్షలాది విలువైన భారీ వృక్షాలను అక్రమంగా నరికివేశారు. ఇప్పుడు ఈ రోడ్డులో రెండు కిలోమీటర్ల దూరం నిలబడేందుకు చెట్లనీడ కూడా లేకుండాపోయింది. నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి ఈ భారీ వృక్షాలు అడ్డంకిగా ఉన్నాయనే కారణంతో అక్రమంగా నరికివేశారు.

భట్టి విక్రమార్క ఆదేశాలతో రోడ్డు నిర్మాణంలో మార్పులు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో ఈ రోడ్డు అభివృద్ధి పనుల్లో చేర్పులు, మార్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ ప్రధాన రహదారిలోని క్రాస్‌రోడ్డు నుంచి 1.6కిలోమీటర్ల మేర నిర్మించ తలపెట్టిన నాలుగు వరుసల రోడ్డును గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వీస్ రోడ్డు వరకు నిర్మించాలని భట్టి విక్రమార్క ఇచ్చిన ఆదేశాలతో మార్పులు చేశారు. నాలుగు వరుసల రోడ్డు వెడల్పును తగ్గించి గ్రీన్‌ఫీల్డ్ హైవే వరకు రోడ్డు నిర్మాణ పొడవును పెంచారు. ఆమేరకు రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఇప్పటివరకు గడిచిన 20నెలల కాలంలో వైరా రిజర్వాయర్ కుడికాల్వ దగ్గరి నుంచి సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల వరకు నత్తనడకను మరిపిస్తూ 700మీటర్ల మేర నాలుగు వరుసల రోడ్డును నిర్మించారు. పూర్తయిన ఈ రోడ్డులో కూడా డివైడర్, సెంట్రల్ లైటింగ్‌ను విస్మరించారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే, పలు రాష్ట్రాలకు అనుసంధానంగా ఉన్న కీలకమైన రోడ్డు

గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వీస్ రోడ్డుకు ఈరోడ్డు ఎంతో కీలకం. భద్రాచలం, కొత్తగూడెం, తల్లాడ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు గ్రీన్‌ఫీల్డ్ పైనుంచి హైదరాబాద్ వచ్చి వెళ్లేందుకు ఈ రోడ్డు ఎంతో కీలకంగా ఉంది. అంతేకాకుండా ప్రతినిత్యం జగ్గయ్యపేటకు వేలాది సిమెంట్, బొగ్గు లారీలు, యాష్ ట్యాంకర్ల రాకపోకలు కొనసాగిస్తున్నాయి. వైరాకు చెందిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ రోడ్డు నుంచే నెలలో మూడ్నాలుగుసార్లు రాకపోకలు కొనసాగిస్తున్నప్పటికీ దీనిపై దృష్టిసారించలేదనే వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి. మారుమూల గ్రామాల్లోని డొంక రోడ్లు సైతం రూ.వేలకోట్లతో బీటీరోడ్డుగా అభివృద్ధి చేస్తున్న భట్టి విక్రమార్క శనివారం వైరాలో రూ.200కోట్లతో నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపనకు ఈ రోడ్డు నుంచే వస్తున్నందున ఈ రోడ్డు నిర్మాణంపై ఆర్అండ్‌బీ అధికారులు, కాంట్రాక్టర్లకు నిర్దిష్ట గడువు విధిస్తూ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

లక్కీడ్రా పేరుతో మోసగించిన వ్యక్తుల అరెస్టు



ఖమ్మం క్రైం, నవంబర్ 21(ఆంధ్రజ్యోతి): లక్కీడ్రాలో స్థలం సొంతం చేసుకోవచ్చంటూ మోసంచేసిన 14 మందిని అరెస్టుచేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు వన్‌టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు. ఖమ్మంలోని వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌నందు శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంభానినగర్‌లోని రెడ్డిబోయిన నిలయం అనే అపార్టుమెంట్‌లోని 102 ప్లాట్‌లో నివాసం ఉంటున్న ఆలస్యం వినయ్‌కుమార్ లక్కీడ్రాలో రూ.500లకే రూ.30లక్షల ప్లాటు అంటూ మోసగిస్తూన్నాడన్న సమాచారంతో వన్‌టౌన్ ఎస్ఐ మౌలానా సదరు యువకుడిని అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. ఈ విచారణలో నిందితుడు ప్రజలను మోసగించాలనే ఉద్దేశంతో ఎటువంటి అనుమతులు లేకుండా లాటరీస్కీం అంటూ బుక్స్ ప్రింట్ చేయించి ఒక్కొక్కరి నుంచి రూ.500 తీసుకుంటూ.. గెలిస్తే ల్యాండ్ వస్తుందని, మోసం చేసినట్లు తెలిపారు. చింతకాని మండలం నేరడ గ్రామంకు చెందిన చింతల అనూష పేరుమీద ఉన్న 563గజాల స్థలంను రూ.7లక్షలకు కొనుగోలుచేసి తన తల్లి ఆలస్యం నాగమణి పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించి ఓ హోంలోన్ ఫైనాన్స్ కంపెనీ నుండి రూ.20 లక్షలకు కొన్నట్లు చూపించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ స్థలంలో 4 గదుల రేకులషెడ్డు ఉండగా పథకంప్రకారం రూ.500లకే సొంతం చేసుకోవచ్చంటూ అక్టోబరులో యువకుడు పుస్తకాలు ప్రింట్ చేయించినట్లు తెలిపారు. ఈ లక్కీడ్రా సంక్రాంతి పండుగకు ప్రకటిస్తామని, ఈ లక్కీడ్రా ద్వారా రూ.25లక్షలు సంపాదించాలని టార్గెట్ పెట్టుకున్నట్లు తెలిపారు. వీరితోపాటు 13మందికి 23 లక్కీడ్రా పుస్తకాలు ఇచ్చి కమీషన్ ఇస్తానని చెప్పాడని తెలిపారు. ఇప్పటికే 533మంది టోకెన్లు కొనగా దీనిద్వారా రూ.2,66,500 పొందాడని తెలిపారు. నిందితుడి నుండి లక్కీడ్రా పుస్తకాలతో పాటు సెల్‌ఫోన్ సీజ్‌చేశామన్నారు. సదరు నిందితుడితో పాటు ఎం.వీరభద్రం, ఎస్‌కే నజీర్‌పాషా, పి. సందీప, పి.సాయితేజ, ఓరుగంటి రాము, రాజా, కోటేశ్వరావు, బి.వీరబాబు, సైదాచారి, దేవా, ఎం.శ్రీను, వెంకన్న, వెంకటేష్‌లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు.

ఖమ్మం జిల్లా.. కమ్యూనిస్టుల ఖిల్లా

(5వ పేజీ తరువాయి)

శుక్రవారం రాత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్(పోస్టాఫీస్ సెంటర్) కు చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఐ శ్రేణులు విప్లవ గీతాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం కూనంనేని, నెల్లికంటి సత్యంలు మాట్లాడుతూ.. విభిన్న సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమైన దేశంలో కులమతాల చిచ్చుతో ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తున్నారన్నారు. దేశంలో నూరు సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సీపీఐ అని కొనియాడారు. స్వాతంత్ర్య సమరంలో బ్రిటీష్ సామాజ్యవాదుల నుంచి అలుపెరగని పోరాటాలు చారిత్రాత్మక పాత్ర పోషించిందని, సీపీఐ పోరాటాలను, త్యాగాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సహజవనరులకు నిలయమైన జిల్లాలో అటవీ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టేందుకు అపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 'రాష్ట్రాన్ని కాపాడండి.. దేశానికి రక్షణ కల్పించాలి' అన్న నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న భారీ బహిరంగ సభకు ఐదు లక్షల మందితో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పొరుగురాష్ట్రాలతో శాంతి చర్చలు జరుపుతూ దేశ పౌరులతో ఎందుకు చర్చలకు అంగికరించరని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగ ం హేమంతరావు, బాల నర్సింహా, జి. శ్రీనివాస్. జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషాలు, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మావోల్లారా.. మాతృ సంస్థ సీపీఐలో సమీకృతం కండి : సీపీఐ సీనియర్ నాయకుడు చాడా వెంకటరెడ్డి

ఎర్ర జెండాలంటే కేంద్ర ప్రభుత్వం వణికి పోతుందని, తమ దోపిడీ సంస్థలకు ఆదివాసీ సంపదలు కట్టబెట్టడానికే మావోయిస్టులను అమానుషంగా కాల్చి చంపుతోందని సీపీఐ సీనియర్ నాయకులు చాడా వెంకటరెడ్డి ఆరోపించారు. శుక్రవారం సీపీఐ శత వసంతాల ముగింపు ప్రచారంలో భాగంగా ఇల్లెందు పాత బస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బొగ్గు గనులను రక్షించుకోవడంలో సింగరేణి కార్మికుల హక్కుల సాధనలో ఎర్రజెండా బిడ్డలు అనేక మంది ఆత్మ బలిదానాలు చేసి సాధించారని తెలిపారు. ఆదివాసీలను, వారికి అండగా ఉన్న మావోయిస్టులను బూటకపు ఎన్‌కౌంటర్ల పేరిట హత్యలు చేస్తున్నారని విమర్శించారు. లొంగిపోయిన మావోయిస్టులకు సీపీఐ అండగా ఉంటుందన్నారు. పోరాటాలకు ఎర్ర జెండాల మాతృసంస్థ సీపీఐలో సమీకృతం కావాలని పిలుపునిచ్చారు. తుదకు వరవరరావు, సాయిబాబా వంటి మేధావులపై అర్బన్ నక్సలైట్ల ముద్ర వేసి అక్రమ నిర్బంధాలకు కేంద్రం పూనుకుందన్నారు. చివరకు సుప్రీంకోర్టు సాయిబాబాను నిర్దోషిగా ప్రకటించిందన్నారు. ప్రజాతంత్ర వాదులపై కేంద్ర ప్రభుత్వం సాగిస్తున్న ఫాసిస్టు చర్యలను నిరసించాలని ఆయన పిలుపునిచ్చారు. సభలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తకెళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు కలవేని శంకర్, మారుపాక అనీల్‌కుమార్, మణికంఠరెడ్డి, భద్రాద్రి జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి విజయసారధి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

విశ్వకవి అందెశ్రీ

- ఆయన జీవితం అన్ని తరాలకు స్ఫూర్తిదాయకం
- ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం
- విశ్వకవి అందెశ్రీ సంస్మరణ సభలో ఘన నివాళి
- హాజరైన విమలక్క, ఏపూరి సోమన్న, నాగన్న, విజయ్


అందెశ్రీ సంస్మరణ సభకు హాజరైన నాయకులు

ఖమ్మంఖానాపురంహవేలి, నవంబరు21 (ఆంధ్రజ్యోతి): లోకకవి అందెశ్రీ జీవితం అన్ని తరాలకు స్ఫూర్తిదాయకమని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఖాసీం అన్నారు. శుక్రవారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన అందెశ్రీ సంస్మరణ సభకు విమలక్క, ఏపూరి సోమన్న, నాగన్న, విజయ్ కలిసి ఆయన ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఖాసీం మాట్లాడుతూ అందెశ్రీ తెలంగాణ మలిదశ ఉద్యమ కాలంలో ప్రతీఒక్కరినీ ప్రభావితం చేశారని తెలిపారు. అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతం తెలంగాణ సమాజాన్ని నిత్యం చైతన్యవంతం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాకారం అయ్యేలా ఉప్పొంగేలా చేసిందన్నారు. గత ప్రభుత్వం అందెశ్రీ పట్ల తీవ్ర వివక్ష, నిర్లక్ష్యం పాటించి అవమానించడం తెలంగాణ ఉద్యమకారులను బాధించిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా రాజముద్ర వేయడం ప్రశంసనీయమని అన్నారు. అందెశ్రీ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని ఆయన పేరుతో స్మృతి వనాన్ని నిర్మించాలని కోరారు. సభలో విమలక్క మాట్లాడుతూ అందెశ్రీ అన్నతో తనకు సాంస్కృతిక అనుబంధం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతలూగించేలా చేసి అందరినీ చైతన్యవంతం చేశామన్నారు.ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఆర్థికంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఆరోగ్య భద్రత స్థిరీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజావాగ్గేయకారులు ఏపూరి సోమన్న, అరుణోదయ నాగన్న, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విమలక్క, ఏపూరి సోమన్న, నాగన్న, విజయ్, పమ్మి రవి ఆలపించిన గేయాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అందెశ్రీ మిత్ర బృందం విజయ్, పమ్మి రవి, చిత్రా రవి, స్వర్ణ భాస్కర్, ప్రజాసంఘాల ప్రతినిధులు , తెలంగాణ ఉద్యమకారులు, కళాకారులు, వివిధ వృత్తుల ప్రతినిధులు పాల్గొన్నారు.

మార్చురీలో సిబ్బంది ప్రక్షాళన

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఖమ్మం కలెక్టరేట్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా జనరల్ ఆస్పత్రిలోని మార్చురీలో పనిచేస్తున్న సిబ్బందిని వ ార్చే సి న ట్లు సూపరింటెండెంట్ డాక్టర్ ఎం నరేందర్ తెలిపారు. మార్చురీలోనూ ముట్టజెప్పాల్సిందే 'ఆంధ్రజ్యోతిలో ' వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. శుక్రవారం ఆయన పోస్టుమార్టం గదిని సందర్శించారు. అక్కడి ఫ్రీజర్లను, సిబ్బంది, వైద్యుల విధుల రిజిస్టర్‌ను పరిశీలించారు. రోజుకు ఎన్ని పోస్టుమార్టంకు వస్తున్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మార్చురీలో ఫొటో గ్రాఫర్‌ను తొలగించారు. అక్కడ పనిచేస్తున్న సహాయకులను మార్చి వేరే సిబ్బందిని నియమించారు. మార్చురీ వద్ద ఎలాంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదంటూ బోర్డులు ప్రదర్శించాలని ఏడీని ఆదేశించారు. పార్థివ వాహనానికి డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు. విధుల కోసం డబ్బులు ఆశిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

అమల్లోకి నాలుగు లేబర్ కోడ్లు

(5వ పేజీ తరువాయి)



కేంద్రం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్..

పురుషులకు సమానంగా వేతనాలు చెల్లించడం, 40 కోట్ల రూపాయలు కార్మికులకు సామాజిక భద్రత పథకం కింద నిధిని ఏర్పాటు చేయడం.. నిర్ణీత గడువులో నియామకం పొందినవారు ఒక సంవత్సరం పిదప గ్రాట్యూటీ చెల్లించడానికి 40 ఏళ్ల వయసు పూర్తి చేసిన ప్రతీ కార్మికుడికి ప్రతి ఏటా మెడికల్ చెకప్‌లు జరపడం, ఓవర్ టైం చేసిన కార్మికులకు రెండింతల వేతనం చెల్లించడం, భారీ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు 100% ఆరోగ్య భద్రత కల్పించడం, అంతర్జాతీయ స్థాయిలో కార్మికుల సామాజిక భద్రత గ్యారెంటీ కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర కార్మిక శాఖ మంత్రి మాండవియ ఈ సందర్భంగా వివరించారు. భారతదేశం 2047 నాటికి విశ్వ గురువుగా ఎదుగుదలకు ఆత్మ నిర్భర్‌లో భాగంగా శ్రామికుల సంక్షేమం కోసం ఒక చారిత్రక నిర్ణయం తీసుకున్నామని తనను కలిసిన భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులకు వివరించారు ఈ సందర్భంగా కార్మిక కోడ్స్‌పై కొన్ని కార్మిక సంఘాలు నిరసనలు ఆందోళనలు చేసినప్పటికీ.. బీఎంఎస్ రెండు కోడ్‌లను పూర్తిస్థాయిలో సమర్థించిందని బీఎంఎస్ నాయకత్వం కేంద్ర మంత్రికి వివరించింది. కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడ్స్‌ను కార్మిక సంక్షేమ లక్ష్యంగా అమలు చేయాలని కోరింది. ఈ మేరకు ప్రధానమంత్రికి కార్మికమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రకటన విడుదల చేసింది. దేశవ్యాప్తంగా కార్మిక నియమావళిని సజావుగా అమలు చేయడానికి పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చింది. మారుతున్న సామాజిక, మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని శ్రామిక శక్తిని ఆధునికంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని బీఎంఎస్ నాయకత్వం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లింది. కేంద్ర మంత్రిని కలిసిన బీఎంఎస్ ప్రతినిధి బృందంలో జాతీయ ప్రధాన కార్యదర్శి రవీంద్ర కుమార్ హిమ్మట్ే ఉపాధ్యక్షుడు మల్లేశం మాజీ అధ్యక్షుడు సాజీ నారాయణ జాతీయ నాయకులు సురేంద్ర ఎన్. గిరీష్ ఆర్య పవన్ కుమార్ రామనాథ్ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంతోనే పల్లెల సమగ్రాభివృద్ధి

(5వ పేజీ తరువాయి)

గ్రామం చాలా అభివృద్ధి జరిగిందన్నారు. స్వామినారాయణ, ఇంటిగ్రేటెడ్, గిరిజన వసతి గృహాలు మంజూరు జరిగాయన్నారు. జిల్లాలో మంచిగా పనిచేసే కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఉన్నారని.. వారి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. రానున్న వేసవికాలంలో రఘునాథపాలెం మండలంలో ప్రతీ చెరువులోకి నీరు ఉండేలా మంచుకొండ ఎత్తిపోతల పథకం, బుగ్గవాగు ద్వారా నీటిని అందిస్తామన్నారు. అనంతరం ఏఎంసీ ఛైర్మన్ యరగర్ల హనుమంతరావు మాట్లాడుతూ.. రఘునాథపాలెం మండలంలో మంత్రి తుమ్మల చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్ మాట్లాడుతూ.. తుమ్మల నాగేశ్వరరావు ఏ నియోజకవర్గంలో గెలుపొందినా..ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశారన్నారు. ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి కేవలం తుమ్మల నాగేశ్వరరావుకే సాధ్యమైతుందన్నారు. అనంతరం శివాయిగూడెంలో అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, విద్యుత్‌శాఖ ఎస్ఈ మహేందర్, డీఈరామారావు,ఏడీఈ సంజీవ్‌రావు, వీవీపాలేం, రఘునాథపాలెం సొసైటీ ఛైర్మన్లు రావూరి సైదుబాబు, తాతా రఘురాం, కాంగ్రెస్ నాయకులు పాలేపు వెంకటరమణ, బానోత్ కిషోర్,కుతుంబాక సీతారామ్,పరిటాల ముత్తయ్య, మునగాని రామలింగం,కిలారి అనిల్, ధరావత్ వీరునాయక్, తగరం నాగరాజు, పరుచూరి శ్రీను, బానోత్ రమేశ్ పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వనజీవి చరిత్ర.. దేశ, విదేశాలలో వినిపించాలి

- ఆస్కార్ అవార్డు వచ్చేలా చిత్రం ఉండాలి
- చిత్ర ప్రారంభోత్సవంలో పలువురు వక్తలు
- రామయ్య సతీమణి జానకమ్మకు పెన్షన్ ఇవ్వాలి : సినీ నటుడు బ్రహ్మాజీ
- ఖమ్మంలో ప్రారంభమైన 'వనజీవి రామయ్య' చిత్రం షూటింగ్


చిత్ర నిర్మాణంలో పాల్గొన్న తారాగణం

ఖమ్మంఖానాపురంహవేలి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): వనజీవి రామయ్యగా ప్రసిద్ధుడైన దరిపల్లి రామయ్య జీవితం ఇతివృత్తంగా తీస్తున్న డాక్యుమెంటరీ చిత్రం ఆస్కార్ అవార్డు వచ్చే విధంగా ఉండాలని.. వన జీవి జీవిత చరిత్ర దేశ, విదేశాలలో వినిపించేలా చిత్రం ఉండాలని జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, నగర మేయర్ నీరజ అన్నారు. ఇందుకు ఖమ్మం ప్రజలు, అధికారుల సహకారం ఉంటుందన్నారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని బల్లేపల్లిలో గల నేచర్ వ్యాలీలో 'వనజీవి రామయ్య' చిత్రం చిత్రీకరణను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎఫ్‌వో, నగర మేయర్, చిత్ర నిర్మాత చంద్రశేఖర్, దర్శకుడు వేముగంటి, సంగీత దర్శకుడు ఖమ్మం నగరవాసి బల్లేపల్లి మోహన్, హీరో బ్రహ్మాజీ, కథానాయిక నాగరాణి, వనజీవి రామయ్య సతీమణి జానకమ్మలు హాజరై ప్రత్యేక పూజలు చేసి చిత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్రానికి ముందుగా డీఎఫ్‌వో క్లాప్ కొట్టి చిత్రాన్ని ప్రారంభించారు. అనంతరం పలు సన్నివేశాలను చిత్రీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రకృతి పరిరక్షణ ఫిలిమ్స్ పతాకంపై పద్మశ్రీ వనజీవి రామయ్య జీవిత చరిత్రకు సంబంధించిన చలన చిత్రాన్ని(డాక్యుమెంటరీఫిల్) రూపొందించడం.. అందులోనూ తమ ఖమ్మం వాసి పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్యపై చిత్రం ప్రారంభం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో చిత్ర షూటింగ్‌లు జరిపే విధంగా అభివృద్ధి జరిపిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రాన్ని ప్రజలు తప్పకుండా ఆదరిస్తారని.. అందుకు ప్రభుత్వం కూడా సహకారం అందిస్తుందన్నారు. చిత్ర దర్శకుడు వేముగంటి, నిర్మాత చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ.. ఈ చిత్ర షూటింగ్‌ను ఖమ్మంలో ప్రారంభించడానికి ముఖ్యకారణం వనజీవి రామయ్య పుట్టినగడ్డ అని అన్నారు. ఆయనపై తీసే చిత్రం మొదటగా ఖమ్మంలోనే షూటింగ్ జరపాలని అనుకున్నామన్నారు.స్థానికులు సహకారం, అధికారులు సహకారంతో చిత్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ చిత్రంలో నటిస్తున్న నటులంతా ఒక్క రూపాయి ఆశించకుండా కేవలం వనజీవి రామయ్య చరిత్ర దేశ విదేశాలలో తెలవాలనే ఉద్దేశ్యంతోనే నటిస్తున్నారన్నారు. ఈ చిత్రానికి తప్పకుండా ఆస్కార్ అవార్డు వచ్చేలా చిత్రీకరిస్తామని అన్నారు. చిత్ర హీరో బ్రహ్మాజీ మాట్లాడుతూ..చిత్రంలో నటించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. వనజీవి రామయ్య జీవిత చరిత్ర విని ఆయనలా ఉండేందుకే ఈచిత్రంలో నటిస్తున్నానని.. ప్రతీ ఒక్కరూ ఈచిత్రాన్ని ఆదరించి ఓమొక్కను నాటాలన్నారు. అలాగే వనజీవి రామయ్య మృతి చెందిన నాటి నుంచి ఆయన సతీమణి జానకమ్మకు అందాల్సిన పెన్షన్ అందడం లేదని.. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి ఆమెకు పెన్షన్ అందేలా చూడాలని కోరారు. అనంతరం చిత్రానికి సంబంధించిన ఓ పాటను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బానోత్ హేస్సేన్, వెంకటేశ్వర్లు, సెడార్ వ్యాలీ వెంచర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆయన శ్వాస.. భద్రాద్రి రాముడే..

భక్త రామదాసు కీర్తనలకు జీవంపోసిన డాక్టర్ మంగళంపల్లి
నేడు బాలమురళీకృష్ణ 9వ వర్ధంతి
2011లో దేవస్థానం ఆస్థాన విద్వాంసులుగా బాధ్యతల స్వీకరణ



2011లో భద్రాద్రి ఆలయ ఆస్థాన విద్వాంసుడిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న మంగళంపల్లి (ఫైల్)

భద్రాచలం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : అదిగో భద్రాద్రి... గౌతమి ఇదిగో చూడండి, పలుకే బంగారమాయనా.. ననుబ్రోవమని చెప్పవే సీతమ్మతల్లి... ఇక్ష్వాకు కుల తిలక ఇక నైన పలుకవే రామచంద్రా... ఏ తీరుగ నను దయ చూచెదవో.. ఇలా ఎన్నో కీర్తనలకు తన గానంతో ప్రసిద్ధ వాగ్గేయకారుడు డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ జీవం పోశారు. భక్త రామదాసు కీర్తనలతో భద్రాద్రి రామునికి నీరాజనం పలికిన మంగళంపల్లి బాలమురళీకృష్ణను భద్రాద్రి వాసులతో పాటు రామ భక్తులు స్మరించుకుంటున్నారు. భక్తరామదాసు రచించి గానం చేసిన ఎన్నో అజరామరమైన కీర్తనలను జనబాహుళ్యంలోకి తీసుకొచ్చిన మహనీయుడు డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. భక్తరామదాసు కీర్తనలను విస్తృత ప్రచారంలో తెచ్చిన కలియుగ వాగ్గేయకారుడు పద్మవిభూషణ్ డా. మంగళంపల్లి బాలమురళీకృష్ణ. భక్తరామదాసు కీర్తనలను దేశ, విదేశాల్లో ఆబాల గోపాలం ఆలకించేలా, అలరించేలా, ఆలపించేలా చేసిన మహా గాయకుడు మంగళంపల్లి బాల మురళీ కృష్ణ 9వ వర్ధంతి నేడు.

ఆ మహా గాయకుడికి భద్రాద్రి రామునితో ఉన్న అనుబంధం అజరామరం. రెండుసార్లు భద్రాద్రికి వచ్చిన ఆయన రామదాసు ఆలపించిన కీర్తనలను భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఆలపించి సంగీత ప్రియులను రామ భక్తులను భక్తి తన్మయత్వంలో ఓలలాడించారు. డా. మంగళంపల్లి బాలమురళీకృష్ణ ను తొలిసారిగా 1972లో భద్రాచలంలో ముక్కోటిని పురస్కరించుకొని నిర్వహించిన వాగ్గేయకారోత్సవాల్లో అప్పటి భద్రాద్రి దేవస్థానం పాలక మండలి చైర్మన్ అల్లూరి మూర్తిరాజు, ఇవో నాగిరెడ్డిలు భద్రాచలంకు ఆహ్వానించడం జరిగింది. 2011 ఫిబ్రవరి 10న మరోసారి భద్రాచలంకు మంగళంపల్లి వచ్చారు. ఇందులో ఎంతో ప్రత్యేకత ఉంది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసులుగా ఉన్న ఆయనను భద్రాద్రి దేవస్థానం ఆస్థాన విద్వాంసులుగా కూడా ఉండాలని అప్పటి భద్రాద్రి దేవస్థానం ఇవో ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ కోరారు. దీంతో ఆయన అందుకు అంగీకరించడంతో భద్రాచలం దేవస్థానం ఆస్థాన విద్వాంసులుగా ఆయనను నియమించేందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి అప్పటి దేవాదాయ శాఖ కమీషనర్ ఆమోదంకు పంపగా అవి ఆమోదంకు నోచుకున్నాయి. దీంతో 2011 ఫిబ్రవరి 10న దేవస్థానం ఆస్థాన విద్వాంసులుగా డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణతో భద్రాచలంలోని చిత్రకూట మండపంలో అప్పటి దేవస్థానం ఈవో ప్రమాణ స్వీకారం చేయించారు. జగత్ ప్రసిద్ధి గాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన ఆస్థాన విద్వాంసుడిగా బాధ్యతలు స్వీకరించడం మహా ప్రసాదంగా భావిస్తున్నానని పద్మవిభూషణ్ మంగళంపల్లి బాలమురళీ కృష్ణ పదవీ బాధ్యతల స్వీకరణసభలో అన్నారు.

లండన్‌లో అపూర్వ స్వాగతం...



1991లో లండన్‌కు వెళ్ళిన సమయంలో లండన్ హీత్రో ఎయిర్‌పోర్టులో అపూర్వ స్వాగతం లభించిన అరుదైన తెలుగు వ్యక్తి డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ. ఆయ న రాకతో ఆనాడు ఎయిర్‌పోర్టులో బాలమురళీకృష్ణ ఆలపించిన అదిగో భద్రాద్రి గౌతమి ఇదిగో చూడండి అంటూ రామదాసు కీర్తనలను ప్లే చేశారు. ఇదే సమయంలో ప్రపంచంలో గర్వించదగ్గ సంగీత సామ్రాట్ డాక్టర్ మంగళంపల్లి వస్తున్నారంటూ ఎయిర్‌పోర్టులో ఉన్న ప్రతిఒక్కరూ లేచి నిల్చొని గౌరవం కనబరిచారు.

గుణాత్మక విద్యతో బోధన చేయండి

ఐటీడీఏ పీవో రాహుల్
దుగినేపల్లిలో పాఠశాలలో పీవో ఆకస్మిక తనిఖీ



ఉపాధ్యాయుడికి సూచనలు చేస్తున్న పీవో రాహుల్

పినపాక, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు ప్రాథమిక దశలో చతుర్విధ ప్రక్రియలపై పట్టుసాధించే విధంగా గుణాత్మక విద్యను ఉపాధ్యాయులు బోధన చేయాలని ఐటీడీఏ పీవో బి రాహుల్ అన్నారు. మండలంలోని దుగినేపల్లి, రామాంజనేయపురం గ్రామాల్లోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి, తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు ప్రాథమిక దశలో చూడడం, వినడం, చదవడం, రాయడం అనే చతుర్విధ ప్రక్రియలపై దృష్టిసారించి, గుణాత్మక విద్యను అందించడంవల్ల విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఉద్దీపకం వర్క్‌బుక్‌ను పంపిణీ చేయడం జరిగిందని, ఉద్దీపకం-2 వర్క్‌బుక్‌ను ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రాక్టీస్ చేయించాలన్నారు. మండల సీఆర్పీలు వీటి నిర్వహణపై పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎల్ఎఫ్ఎల్‌హెచ్ ఎం.ముత్తయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో సీసీఐ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



మార్కెట్ గేటు ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం శ్రేణులు

సీపీఎం రాష్ట్ర నాయకుడు పోతినేని

ఖమ్మంమార్కెట్ నవంబరు21 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వ్యవసాయమార్కెట్‌లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన ఆయన మాట్లాడుతూ తేమశాతం నిబంధనలు సడలించి రైతుల పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలని, స్థానిక విపణిలో ప్రైవేటు వ్యాపారుల దోపిడీని అరికట్టాలన్నారు. ఈ సందర్భంగా యార్డులో తిరుగుతూ కొనుగోళ్ళను పరిశీలించి, పత్తి రైతులతో మాట్లాడారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి మార్కెట్ గేటు ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వై. విక్రమ్, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

25న ఉమ్మడి జిల్లా వాలీబాల్ జట్ల ఎంపికలు

ఖమ్మం స్పోర్ట్స్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ఈనెల 29 నుంచి సిరిసిల్లలో జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనే జూనియర్ బాలుర, బాలికల జిల్లా జట్లను ఈనెల 25న భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో ఎంపిక చేయనున్నట్లు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి గోవిందరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని ఆయన తెలిపారు. ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు 2008 జనవరి 1 తరువాత జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ వయస్సు ధ్రువీకరణ పత్రం, ఆధార్, 6 పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ఉదయం 9 గంటల కల్లా స్టేడియానికి చేరుకోవాలని కోరారు.

రేపు క్రికెట్ జట్ల ఎంపికలు

ఖమ్మం స్పోర్ట్స్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ఇంట్రా డిస్ట్రిక్ట్- 2025 లీగ్ టోర్నమెంట్‌లో పాల్గొనే అండర్- 14, 16 బాలుర, బాలికల జిల్లా క్రికెట్ జట్లను ఆదివారం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఎంపిక చేయనున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) కో-ఆర్డినేటర్ ఎండీ. మసూద్‌పాషా, మేనేజర్ ఫారూక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపికచేసి త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ వయస్సు ధృవీకరణ, ఆధార్‌తో ఉదయం 10 గంటలకల్లా స్టేడియానికి చేరుకోవాలని కోరారు.

సైక్లింగ్ యాత్రికుడికి ఘన సన్మానం



గోపిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు తమ్మినేని నవీన్ తదితరులు

ఖమ్మం రూరల్, నవంబర్ 21 (ఆంధ్రజ్యోతి): సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినాన్ని పురస్కరించుకుని రైడ్ ఫర్ యూనిటీ అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వ ర్యంలో ఫిట్ ఇండియా నిర్వహించిన కాశ్మీర్ నుంచి కన్యాకు మారి వరకు కేటు కే సైక్లింగ్ భాగంలో 16 రోజుల్లో 4,249 కిలోమీటర్ల మేర సైకిల్ రైడ్ నిర్వహించడం జరిగింది. ఈ సైకిల్ రైడ్‌లో దేశ వ్యాప్తంగా 150 మంది రైడర్స్ పాల్గొనగా తెలంగాణ నుంచి 9 మందికి మాత్రమే అవకాశం దక్కింది. ఈ ఈవెంట్‌లో తెలంగాణ రాష్ట్రం నుండి 9మంది పాల్గొనగా అందులో ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన రేగళ్ల గోపి సెలెక్టయ్యారు. గోపి 16 రోజుల్లో 4,249 కిలోమీటర్లు విజయవంతంగా రైడ్ పూర్తిచేశాడు. ఈ సందర్భంగా తన రైడ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన రేగళ్ల గోపిని శుక్రవారం తెల్దారుపల్లి, మద్దులపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ నాయకులు తమ్మినేని నవీన్ మాట్లాడుతూ రోజుకు 250 నుంచి 300 కిలోమీటర్ల వరకు సైక్లింగ్ చే యడం గర్వించదగిని విషయమన్నారు. 16 రోజుల్లో 4,249 కిలోమీటర్లు విజయవంతంగా పూర్తి చేసిన రేగళ్ల గోపిని నేటి యువతి, యువకులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు, వినోద్, వీర బాబు, రంగారావు, గోపయ్య, బాబు, రమేష్, శ్రీను, మహేష్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో మర్కోడు ఆశ్రమ విద్యార్థులు

వివిధ క్రీడల్లో 9 మంది ఎంపిక



రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

ఆళ్లపల్లి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) ఆళ్లపల్లి మండలం, మర్కోడు గిరిజన ఆశ్రమ పాఠశాల బాలుర విద్యార్థులు వివిధ క్రీడల నుంచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైయ్యారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో ఇటీవల పాల్వంచలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడల్లో మర్కోడు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. కాగా అందులో 9 మంది విద్యార్థులు అంగర్-14, కోకో, అండర్14-వాలీబాల్, అండర్-14, 17 కబడ్డీ, అండర్- 14 డిస్కస్‌త్రోలో విద్యార్థుల ప్రతిభను గుర్తించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికచేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మర్కోడు ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం ముత్తయ్య, వార్డెన్, రవీందర్, పీఈటీ వీరభద్రం, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, బాలకృష్ణ, సంధ్యలు విద్యార్థులను అభినందించారు.

బైక్‌పై ప్రమాదకరంగా యువకుల స్టంట్లు



జాతీయ రహదారిపై బైక్‌తో యువకుల ప్రమాదకర విన్యాసాలు

కూసుమంచి, నవంబరు21 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం-సూర్యాపేట జాతీయ రహదారిపై నలుగురు యువకులు బైకలపై ప్రమాదకర విన్యాసాలు చేస్తూ హల్‌చల్ సృష్టించారు. ఖమ్మంరూరల్ మండలం మద్దులపల్లి నుంచి సూర్యాపేట వైపు ప్రయాణిస్తూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ విన్యాసాలు చేశారు. బైక్‌ను వంకలు తిప్పుతూ, ముందు హ్యాండిల్‌ను గాల్లోకి లేపుతూ డ్రైవ్ చేశారు. దీంతో వెనుక నుంచి వచ్చే వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. వెనుకనుంచి ప్రయాణించే వాహనదారులు బైక్ విన్యాసాలను మొబైల్‌లో వీడియోతీసి సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్ అయ్యాయి. యువకులు నడుపుతున్న బైక్‌కు నెంబర్‌ప్లేట్ లేకపోవడం గమనార్హం. పోలీసులు యువకులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇళ్లకు చేరిన 'ఆశ్రమ' విద్యార్థినులు

దుమ్ముగూడెం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): వారం క్రితం అదృశ్యమైన ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు శుక్రవారం తిరిగి ఇళ్లకు చేరారు. ఇద్దరు విద్యార్థినులు మండలంలోని ఓ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 8, 9 తరగతులు చదువుతున్నారు. వీరు వారం క్రితం బ్యాంకు ఖాతా తెరిచేందుకు తమ బంధువులతో కలిసి లక్ష్మీనగరంకు వచ్చిన విద్యార్థినులు తిరిగి తమ ఇంటికి కానీ, పాఠశాలకు కానీ వెళ్లలేదు. ఇద్దరూ స్నేహితులు కాగా, వీరు రెండు వేర్వేరు గ్రామాల్లోని బంధువుల ఇళ్లకు వెళ్లారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఇద్దరి విద్యార్థినులను తిరిగి ఇళ్లకు తీసుకరావడంతో కథ సుఖాంతమైంది.

మామిడి పుల్లల ట్రాక్టర్ స్వాధీనం

దమ్మపేట, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మామిడి పుల్ల లోడుతో వెళుతున్న ట్రాక్టర్‌ను ముష్టి బండ గ్రామ సమీపంలో గురువారం అర్ధ రాత్రి దమ్మపేట పారెస్టు అధికారులు పట్టుకున్నారు. ఈఘటనపై రేంజర్ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం అనుమతులు లేకుండా మామిడి పుల్లను ట్రాక్టర్‌లో ఏపికి తరిలిస్తుండగా ముష్టిబండ గ్రామ సమీపంలో బీట్ గార్డు పట్టుకుని ట్రాక్టర్‌ను దమ్మపేట అటవీ కార్యాలయానికి తరలించి నట్లు తెలిపారు. అక్రమంగా పుల్లను తరలించటంపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వేబ్రిడ్జి తూకంలో తేడా : పోలీసులకు ఫిర్యాదు

జూలూరుపాడు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): వేబ్రిడ్జి తూకంలో మోసం చేశారని ఓ రైతు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధిత రైతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన బానోత్ కిషన్ అనే రైతు ట్రాక్టర్‌లో పత్తిని విక్రయించడానికి జూలూరుపాడుకు తీసుకొచ్చారు. కాడా పత్తి బేరం కావడంతో ఓ వేబ్రిడ్జిలో తూకం వేయించి వ్యాపారికి విక్రయించాడు. సదరు వ్యాపారి వద్ద రైతు డబ్బులు తీసుకుని వెళ్లాడు. రైతు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని చేపడుతుండటంతో కంకర కోసం జూలూరుపాడులోని క్రషర్ మిల్లు వద్దకు వెళ్లాడు. అక్కడ ఉన్న వేబ్రిడ్జిలో ఖాళీ ట్రాక్టర్‌ను కాట వేయించాడు. ఆతర్వాత కంకర లోడ్ చేసి కాట వేశారు. కాగా పత్తి విక్రయ కేంద్రం వద్ద పెట్టిన వేబ్రిడ్జి తూకంలో, క్రషర్ మిల్లు వేబ్రిడ్జి లోని కాటలో తేడా ఉన్నట్లు రైతు గుర్తించి కంకర లోడుతో ఉన్న ట్రాక్టర్‌ను జూలూరుపాడులోని మరో రెండు వేబ్రిడ్జిలలో కాట వేయించాడు. ఈ రెండు చోట్ల, క్రషర్‌మిల్లు లోని వేబ్రిడ్జి కాటాలలో తూకాలు సమానంగా వచ్చినట్లు తెలిపాడు. అంతకు ముందు పత్తి తూకం పెట్టిన వేబ్రిడ్జి తూకంలో 70 కేజీల పత్తి తేడా వచ్చినట్లు రైతు ఆరోపించాడు. తూకంలో ఎందుకు తేడా వచ్చిందని, రైతులను మోసం చేయడం ఏమిటంటు సదరు వేబ్రిడ్జి యాజమానితో వివాదానికి దిగాడు. తనకు నష్టం జరిగిందని వాపోయాడు. ఈ సంఘటనపై రైతు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఖమ్మంలో జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు
జిల్లా అధ్యక్ష,కార్యదర్శులుగా రాజు, ప్రవీణ్



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

ఖమ్మం రూరల్, నవంబర్ 21 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా కేంద్రంగా జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం గ్రామం వద్ద గల జీవీఆర్ ఫంక్షన్ హాల్లో యర్రా శ్రీకాంత్, నర్రా రమేష్ ప్రాంగణంలో ఎస్ఎఫ్ఐ 47వ మహాసభలు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో నాగరాజు మాట్లాడుతు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.పదివేల కోట్ల ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడ్డాక విద్యారంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వేల ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయన్నారు. కేసీఆర్ పేదవిద్యార్థులను విద్యకు దూరం చేసేందుకు అనేక కుట్రలు పన్నాడని విమర్శించారు. పదేళ్ల పాలన పేపర్ లీకేజీలతోనే నడించిందన్నారు. అనేక హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ తరహాలోనే పాలన కొనసాగిస్తూ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు ఎక్కువకాలం మనుగడ సాధించలేదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విద్యారంగం పట్ల శ్రద్ధ కనబరచాలని హెచ్చరించారు. తెలంగాణలో యూనివర్సిటీ, పీజీ, బీపీడీ కాలేజీలకు అనుబంధంగా గర్ల్స్ హాస్టల్స్‌ను నిర్మించాలని, ఖాళీగాఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పీఈటీ, పీడీ పోస్టులను స్పెషల్ డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని కోరారు. అనంతరం 27మందితో కూడిన జిల్లా కమిటీని, తొమ్మిది మందితో కూడిన ఆఫీస్ బేరర్స్‌ను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా వంకాయల రాజు, తుడుం ప్రవీణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బండి రమేష్, పద్మ, యర్రా శ్రీనివాస్‌రావు, శ్రీను, సుదర్శన్ రెడ్డి, నంద్రా ప్రసాద్, షేక్. బషీరుద్దీన్, జక్కంపూడి కృష్ణ, మధు,నందిగామ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన వ్యాన్

ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు
విద్యుత్ లైన్‌కు డ్యామేజీ.. రూ.30 వేలు నష్టం



రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సును ఢీకొన్న వ్యాన్

దమ్మపేట, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మందలపల్లి- సత్తుపల్లి ప్రధాన రహదారి ముష్టిబండ గ్రామ సమీపంలో వ్యాన్ ఆర్టీసీ బస్‌ను ఢీకొట్టగా ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈఘటనకు సంబంధించి దమ్మపేట పోలీసులు తెలిపిన వివరాలు ఇలా.. అశ్వారావుపేట నుంచి సత్తుపల్లి వైపు టీజీ ఆర్టీసీకి చెందిన డీలక్స్ బస్సును ఏపీలోని చింతలపూడి మండలం నామవరం గ్రామానికి చెందిన భూక్యా రవి వ్యాన్‌తో అశ్వారావుపేటకు బయలు దేరాడు. ముష్టిబండ గ్రామ సమీపంలో ప్రధాన రహదారి క్రాస్‌చేసి ప్రధాన రహదారిపై ఆటో వెళుతుండగా లారీని తప్పించబోయి అటుగా వస్తున్న ఆర్టీసీ బస్ ఢీకొట్టి పక్కనే విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో రవికు గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో విద్యుత్‌లైన్‌కు నష్టం జరగటంతో ఏఈ సాయికిరణ్ దమ్మపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వ్యాన్ డ్రైవర్ వేగంగా వస్తూ ఎలాంటి రహదారి నిభందనలు పాటించకుండా ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో పాటు పక్కనే విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టడంతో విద్యుత్ లైన్ డ్యామెజ్ అయిందని దమ్మపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈఘటన వల్ల విద్యుత్ శాఖకు రూ.30వేలు నష్టం జరిగిందని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్ఐ సాయికిషోర్‌రెడ్డి కేసు నమోదు చేశారు. ప్రధాన రహదారిపై బస్సును వ్యాన్ ఢీకొనడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. రోడ్డు ప్రమాదంలో ప్రధాన రహదారిపై పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు వెంటనే ప్రమాదం జరిగిన వాహనాన్ని తొలిగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

ఒకేరోజు బ్యాంకు రుణం

దరఖాస్తుదారుల వద్దకే బ్యాంకర్లు
ఖమ్మం మెప్మాలో వినూత్న రుణప్రయోగం
ఒకేరోజు 33మంది వీధివ్యాపారులకు రుణాల మంజూరు



ఖమ్మంకార్పొరేషన్, నవంబరు21 (ఆంధ్రజ్యోతి): రూ.10వేలు రుణం బ్యాంకు నుంచి మంజూరు కావాలంటే పది నెలల పాటు బ్యాంకులు చుట్టూ ఆధార్ కార్డు, వృత్తి, వ్యాపార, ఐటీ దరఖాస్తులు పట్టుకొని తిరగాల్సి ఉంటుంది. కానీ రాష్ట్రంలోనే వినూత్నంగా ఖమ్మం పట్టణ పేదరిక నిర్మూలనసంస్థ అధికారులు వినూత్న రుణప్రయోగం చేశారు. రుణాలు కావాల్సిన వీధి వ్యాపారుల వద్దకే వచ్చి ఒకే రోజు బ్యాంకు రుణాలను అందించి శభాష్ అనిపించుకున్నారు. దీంతో వీధి వ్యాపారులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి స్వనిధి ఆధ్వర్యంలో వీధి వ్యాపారులకు రూ.15వేలు, రూ.25వేలు, రూ.50వేలు విడతల వారీగా బ్యాంకర్ల ద్వారా రుణాలను అందిస్తున్నారు. అయితే వీధి వ్యాపారులు తమ వ్యాపార ఫొటో, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌పుస్తకం తీసుకొని మెప్మా కార్యాలయానికి వచ్చి అక్కడ ఆన్‌లైన్ చేయించుకొని తిరిగి బ్యాంకుకు వెళ్లిన తర్వాత కొంత మంది బ్యాంకర్లు సరిగా రుణాలను ఇవ్వకుండా తిప్పుకుంటున్నారు. దీంతో ఖమ్మం పట్టణ పేదరిక నిర్మూలన అధికారి గుడిపూడి సుజాతరాణి వినూత్నంగా ఆలోచించారు. ఖమ్మంలోని యూనియన్ బ్యాంకు అధికారులతో మాట్లాడారు. శుక్రవారం ఉదయం ఖమ్మం నగర పాలక సంస్థలోని మెప్మా కార్యాలయానికి ఆర్పీల ద్వారా వీధి వ్యాపారులను పిలించారు. కంప్యూటర్ ఆపరేటర్లతో ఆన్‌లైన్ చేయించారు. కమ్యూనిటీ ఆర్గనైజర్లతో దరఖాస్తులు పరిశీలన చేయించారు. మధ్యాహ్నం బ్యాంకర్లను పిలిపించి నేరుగా వీధి వ్యాపారులు, ఆర్పీలు, సీవోల సమక్షంలోనే వీధి వ్యాపారుల రుణాలకు కావాల్సిన బ్యాంకు ప్రక్రియ పూర్తి చేశారు. ఒకే రోజు 33 మంది వీధి వ్యాపారుల బ్యాంకు ఖాతాలకు రుణాలు అందిస్తున్నట్లు రశీదులు అందించారు. ఒకే రోజు రుణాలు మంజూరు కావటం బ్యాంకర్లే దరఖాస్తుదారుల వద్దకు వచ్చి రుణాలు ఇవ్వటంతో వీధి వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. కమ్యూనిటీ ఆర్గనైజర్లు షేక్ సల్మా, గోపోజి ఉపేంద్రమ్మ, చిలకా ద్రౌపది, బ్యాంకర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకులు మృతి

దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం
మృతులది ఖమ్మం నగరం చెరువు బజార్



తండ్రీకొడుకులు వేణు, మహేందర్ (ఫైల్)

చింతకాని, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తండ్రి, చిన్న కు మారుడు మృతి చెందగా, భార్య, పెద్ద కుమారుడికి తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామ సమీపంలో ఖమ్మం-బోనకల్ రోడ్డుపై శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మంనగరం చెరువు బజారుకు చెందిన సట్టు వేణు(38) అయ్యప్పమాల ధరించారు. శుక్ర వారం దైవదర్శనం నిమిత్తం స్నేహితుని కారు తీసుకుని భార్య శోభారాణి, ఇద్ద రు కుమారులు త్రివిక్రమ్, మహేందర్, బంధువులు పగిళ్లపల్లి దీపిక, వట్టికొం డ సమతలు కలసి శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి, పెనుగంచిప్రోలు శ్రీలక్ష్మీ తిరుపతమ్మ సన్నిధికి వెళ్లారు. పూజా కార్యక్ర మాల అనంతరం మధ్యాహ్నం ఇంటికి తిరిగి వస్తుండగా కారు మత్కేపల్లి క్రాస్‌రోడ్డు సమీపంలోకి చేరుకోగానే ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కల్వర్టుకు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రగాయాలైన క్షతగాత్రుల ను పోలీసులు 108వాహనంలో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించా రు. క్షతగాత్రులను పరీక్షించిన వైద్యులు కారు నడుపుతున్న వేణు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన వేణు చిన్న కుమారుడు మహేందర్(9)ను వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మిగిలిన నలుగురికి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుని తల్లి సట్టు దుర్గ ఫిర్యాదు మేరకు ఎస్ఐ వీరేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

కూసుమంచి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని గట్టుసింగారం గ్రామంలో షార్ట్‌సర్క్యూట్ కారణంగి ఇల్లు దగ్ధం అయ్యింది. గ్రామానికి చెంది న వెల్లంపల్లి కిషన్‌రావుకు చెందిన ఇల్లు ఇదే గ్రామానికి చెందిన ఆడెపు వీరాస్వామి అనే రైతుకు కిరాయికి ఇచ్చారు. ఈక్రమంలో రైతు మధ్యాహ్నం సమయంలో పొలానికి వెళ్లగా ఇంట్లో మంటలు చెలరేగడంతో ఫైర్ అధికారులకు సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకవచ్చారు. ఈ ఘటనలో సుమారు రూ.10లక్షల వరకు ఆస్తినష్టం సంభవించిందని బాధితులు తెలిపారు.



చాంబర్ విజేతలకు టీడీపీ నేతల సత్కారం

ఖమ్మంమామిళ్లగూడెం,నవంబరు21(ఆంధ్రజ్యోతి):చాంబర్ ఆఫ్‌కామర్స్ ఎన్నికల్లో విజయం సాధించిన టీడీపీ నేతలకు శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో సత్కరించారు. చాంబర్‌ఆఫ్ కామర్స్ మెయిన్ ప్యానల్‌లో జాయింట్ సెక్రటరీ బాదే రవి, కార్యవర్గ సభ్యులు వూట్ల రామనాథం, దిగుమతి కార్యదర్శిగా కందిబండ నర్సింహరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వనమావాసు, సిరికొండ వెంకటేశ్వరరావు, కేతినేని హరీష్, మాజీ కార్పొరేటర్ పెను గొండ ఉపేందర్, చింతనిప్పు నాగేశ్వరరావు, కన్నేటి వృథ్వి, మద్దినేని శ్రీనివాస్, ఎస్సీ రమణ, తాళ్లూరి నారాయణ, పేరసాని సురేష్, రాంపూరి నాగేశ్వరరావు, బానోతు శ్రీను పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు

ఖమ్మంఅర్బన్,నవంబరు21(ఆంధ్రజ్యోతి):విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. పీడీఎస్‌యూ జిల్లా 23వ మహాసభ శుక్రవారం ఖమ్మంలో జరిగింది. ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీకళాశాలలో జరిగిన సభలో ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షుడు ఐవీ రమణారావు, ఆహ్వానసంఘం అధ్యక్షుడు తాళ్లూరి వేణు, ప్రముఖ కవి తిర్మల్ మాట్లాడారు. పీడీఎస్‌యూ విద్యార్థుల సమస్యల పరిష్కారంలో వారి గొంతుకగా మారిందన్నారు. పాలకుల విధానాల వల్ల నేడు పేదవిద్యార్థులు చదువుకు దూరం అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం వల్ల పేదవిద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారన్నారు.కార్యక్రమంలో పీడీఎస్‌యూ జాతీయ నాయకులు పి.మహేష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, జిల్లాప్రధానకార్యదర్శి జీ.మస్తాన్, పీవైఎల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కోలాలక్ష్మీనారాయణ, పౌరహక్కుల సంఘం నాయకులు విప్లవ్‌కుమార్, దేవిశెట్టి విజయ్ పాల్గొన్నారు.

నివాసిత ప్రాంతాల్లో వైన్ షాపు రద్దు చేయాలి

ఖమ్మంఅర్బన్, నవంబరు21(ఆంధ్రజ్యోతి):బుర్హాన్‌పురం నేతాజీ నగర్ 6వ వీధిలో నివాస ప్రాంతంలో కొత్తగా మంజూరైన వైన్‌షాప్ లైసెన్స్‌ను రద్దు చేయాలని స్థానికులు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతిపత్రం సమర్పించారు. స్కూల్, కాలేజీ విద్యార్థులు వెళ్లేమార్గంలో వైన్‌షాపుకు లైసెన్స్ ఇచ్చారని అన్నారు. నేతాజీ విగ్రహం, గణేష్ నవరాత్రులు తదితర సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించే ప్రాంతంలో షాపు ఏర్పాటు సరికాదన్నారు. లైసెన్సును రద్దు చేయకపోతే నిరహారదీక్షకు పాల్పడతామన్నారు.

గంగపుత్రుల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్‌కు వినతి

ఖమ్మంచర్చికాంపౌండ్,నవంబరు21(ఆంధ్రజ్యోతి):గంగపుత్రుల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని గంగపుత్ర సంఘం సభ్యులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నం ప్రసన్నకృష్ణ మాట్లాడుతూ గంగపుత్రులకు ఆర్థికంఆ, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడినటువంటి బెస్తలకు ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కలిపించాలని మంత్రి తుమ్మలకు విన్నవించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బెస్తలకు టికెట్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమలో జిల్లాప్రధాన కార్యదర్శి దేశబోయిన మంగారావు, కోశాధికారి పెద్దపల్లి సుధాకర్, నగర అధ్యక్షుడు చేతికృష్ణ, సింగం అంజయ్య, వెంకట్, మురళి, రమేష్ పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలి

తిరుమలాయపాలెం, నవంబరు21(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ కార్మికులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లానాయకులు కమ్మకోమటి నాగేశ్వరావు పేర్కొన్నారు. శుక్రవారం పిండిప్రోలులో రాయల వెంకటనారాయణ స్మారకభవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయడంలేదని, ఆరోపించారు.ఎన్నికల సయంలో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు అమలుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.వెంకటస్వామి, యడ్లపల్లి నవీన్, రాయిండ్లచిరంజీవి, మీగడ సత్యం, పి.మధు పాల్గొన్నారు.

సైన్స్ మ్యూజియం ప్రారంభించాలి

పీడీఎస్‌యూ డివిజన్ కమిటీ .

ఖమ్మంఅర్బన్,నవంబరు21(ఆంధ్రజ్యోతి): రెండేళ్లుగా మూతపడి ఉన్న జిల్లా సైన్స్ మ్యూజియాన్ని వెంటనే తెరిపించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా పీడీఎస్‌యూ ఖమ్మండివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సాధిక్ పాష, యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ పాతడీఈవో కార్యాలయంలోని సైన్స్‌మ్యూజియాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని కోరారు. సమస్యపై అడిషనల్ కలెక్టర్ స్పందించారు. జిల్లా విద్యాశాఖాధికారి చైతన్యజైనీకి ఫోన్ చేశారు. సమస్యనుపరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు వినయ్, హరిశ్చంద్రప్రసాద్, అశోక్, శ్రీను పాల్గొన్నారు.

ఆలయ ధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు

ఖమ్మంబైపాస్‌రోడ్, నవంబరు21(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తులు ఆలయం ధ్వసం చేసిన సంఘటనపై ఖానాపురంహవేలి పోలీసులకు బీజేపీ జిల్లా నాయకులు కుమిలి శ్రీనివాసరావు శుక్రవారం ఫిర్యాదు చేశారు. 9వడివిజన్‌లోనిరోటరీనగర్ ఎన్ఎస్‌పీ కాలవ సమీపంలో ఉన్న అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం పిల్లర్లను గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు జేసీబీ తో ధ్వంసం చేశారు. వారిని గుర్తించి చర్యలు తీసుకోలని ఫిర్యాదులో పేర్కొన్నట్టు శ్రీనివాసరావు తెలిపారు.

రెండు బైక్‌లు ఢీ.. ఇద్దరికి గాయాలు

బోనకల్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని రావినూతల సమీపంలో శుక్రవారం రెండు బైక్‌లు పరస్పరం ఢీ కొన్న సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే మధిర మండలం మాటూరుకు చెందిన కంచపోగు మనోజ్ ద్వి చక్ర వాహనం పై ఖమ్మం నుంచి తన గ్రామానికి వస్తున్నాడు. ఈ క్రమంలో మిరియాల మధు బైక్ పై రావినూతల వైపుకు వస్తుండగా ఎదురెదురుగా వాహనాలు ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో ఇద్దరికి గాయాలు కాగా 108 సిబ్బంది కోట బాను సహన్, మిథున్ చక్రవర్తిలు ప్రథమ చికిత్స చేసి వాహనం ద్వార ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

వైరాలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

వైరా నవంబరు21(ఆంధ్రజ్యోతి): ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం శుక్రవారం వైరాలోని మత్స్య విత్తన కేంద్రంలో ఘనంగా జరుగుపుకున్నారు. ఈ కార్యక్రమం మత్స్యకారుల సంఘం ప్రెసిడెంట్ మామిడి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో జరిగగా కార్యక్రమంలో ముఖ్యఅథిధి జిల్లా మత్స్యశాఖ జిల్లా అధికారి జి.శివప్రసాద్ పాల్గొని మాట్లాడారు. మత్స్యకారులు తమ సంపదను పెంచుకుంటు బలోపేతం కావాలన్నారు. చేపల ఉత్పత్తిని పెంచే విధంగా ఫర్టిలైజర్స్ వాడి భూసారం పెంచాలని, దీంతో అధిక దిగుబడి సాధించగలమన్నారు. కార్యక్రమంలో బెనర్జి రాజేష్, వెంకటరమణ, నరిసింహరావు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలల్లో సత్తాచాటుతాం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు

సత్తుపల్లిరూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికలల్లో సత్తాచాటుతామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ నగర్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి క్షేత్రస్థాయిలో చాలా వ్యతిరేకత ఉందని, దాని వల్లే ఇన్ని రోజులు ఏదో ఒక పేరుతో ఎన్నికలు జరపకుండా తాత్సారం చేసిందని, చివరికి హైకోర్టు మొట్టికాయలు వేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో స్థానిక సంస్థలు నిర్వహిస్తామని చెబుతుందన్నారు. నాయుడు రాఘవరావు, భాస్కర్ది వీరంరాజు, సుదర్శన్‌మిశ్రా, పాల నాగసురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో మహాకుంకుమార్చన

మహా కుంకుమార్చన

- 3000 మంది మహిళలచే పూజలు
- గుంటుమల్లేశ్వర స్వామి ఆలయంలో మహాకుంకుమార్చన
- పర్ణశాల రామాలయంలో శ్రీలక్ష్మీనారాయణ కల్యాణం
- మహాఅన్నదానం

ఖమ్మంఖానాపురంహవేలి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాస ముగింపు గౌరీ పాడ్యమి పురస్కరించుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలుఆలయాలలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని శ్రీ భ్రమరాంబసమేత గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో, ఇందిరానగర్ పర్ణశాల రామాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో 3000వేల మంది మహిళలచే సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం మహాఅన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాయకులు ఎర్రం బాలగంగాధర్ తిలక్, కార్పొరేటర్లు కన్నం వైష్ణవి, ఎల్లంపల్లి వెంకట్రావు, వాసంశెట్టి నరసింహారావు మహా అన్నదానాన్ని ప్రారంభించారు.ఈకార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి చుండూరు రామకోటేశ్వరరావు, భక్త బృందం చైర్మన్‌మాడిశెట్టి మదన్మోహన్, ఆలయ అర్చకులు దాములూరి కృష్ణ శర్మ, వీరభద్ర శర్మ, పాల్గొన్నారు.ఇందిరానగర్ పర్ణశాల రామాలయంలో శ్రీలక్ష్మీనారాయణ కల్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదానాన్ని చావా నారాయణరావు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్ చావా మాధురి, ఈవో నరసింహారావు,అర్చకులు కృష్ణ కిషోర్ పాల్గొన్నారు.



పర్ణశాలలో అన్నదానం నిర్వహిస్తున్న చావా నారాయరావు



ఎస్పీ ఆఫీస్ రోడ్డు శివాలయంలో అన్నదానం..

పుట్‌పాత్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

రోడ్డు ప్రమాదాల నియంత్రణపై కలెక్టర్ సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మంకలెక్టరేట్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రధాన రోడ్లలో పుట్‌పాత్‌ల ఏర్పాటుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కోరారు. కలెక్టరేట్‌లో తన ఛాంబర్‌లో శుక్రవారం ఆయన నగరంలో ప్రధాన రోడ్లలో పుట్‌పాత్‌ల ఏర్పాటు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ తదితర అంశాలపై సమీక్షించారు. నగరంలోని వైరారోడ్డు, బైపాస్ రోడ్డు, ఇల్లెందు రోడ్డు లాంటి 8ప్రధానరోడ్లకు పుట్‌పాత్‌ల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. ప్లాంటేషన్, స్ట్రీట్‌లైట్లు, టైల్స్, సైకిల్ ట్రాక్, బస్‌బేసైతం ఉండేలా చూడాలన్నారు. ఇతర నగరాల్లో ఉన్న డిజైన్లను పరిశీలించి ఖమ్మం అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిర్మాణం ఉండాలన్నారు. సెంట్రల్ డివైడర్‌తో పాటు పుట్‌పాత్‌వే అధికంగా ఉండేలా చూడాలన్నారు. నగరంలో రాంగ్‌సైడ్ డ్రైవింగ్‌ను అరికట్టాలన్నారు. దీనికి ఏఐసాంకేతికత సహాయంతో గుర్తించేలా ఏర్పాట్లు చేసి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో పలుచోట్ల గుంతలను పూడ్చి రోడ్లను మరమ్మతు చేశామన్నారు. ప్రస్తుతం లేన్‌మార్కింగ్ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ సమావేశలో మునిసిపల్ డీఈ ధరణికుమార్, సంబంధిత అధికారులున్నారు.

నేడు జాబ్‌మేళా

ఖమ్మంకలెక్టరేట్,నవంబరు21(ఆంధ్రజ్యోతి):జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగం మారుతి అగ్రోటెక్ , ఫర్టిలైజర్స్ హైదరాబాద్‌లో ఉద్యోగాలను కల్పించేందుకు నవంబరు 22 ఉదయం ప్రభుత్వ ఐటీఐ టేకులపల్లిలో జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు జిల్లాఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో పనిచేసే విధంగా మార్కెటింగ్ సేల్స్, ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఏదైనా డిగ్రీ అర్హత ఉన్న 20నుంచి 40 వయస్సు ఉన్న యువతీయువకులు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి రూ 20 నుంచి 30వేల వరకు వేతనం ఉంటుందన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేంద్రం

26న ఎస్‌కేఎం ఆధ్వర్యంలో దేశ వ్యాప్త నిరసనలు

టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి రామయ్య



మాట్లాడుతున్న టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి రామయ్య

ఖమ్మంకార్పొరేషన్,నవంబరు21(ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మి, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న దేశ వ్యాప్తంగా ఎస్‌కేఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతాయని టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి జీ రామయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో టీయూసీఐ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 20నవంబరు 2020లో కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను అమలు చేసిందన్నారు. ఆ చట్టాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా పిలుపుఇవ్వటం జరిగిందన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా లేబర్ కోడ్‌లను రూపొందించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళలో ఎంతో కార్మికులు ఆర్థికంగా నష్టపోయారని ఆరోపించారు. ఈ సమావేశంలో ములకలపల్లి లక్ష్మీనారాయణ, కే శ్రీనివాస్, బొమ్మకంటి రమేశ్, జలగం లచ్చయ్య,తిరపయ్య, దాసు, సైదులు, ఉపేందర్, పాక లింగయ్య, రామరావు, వీరారెడ్డి పాల్గొన్నారు.

రాజ్యాంగ వ్యవస్థలను ఖూనీ చేస్తున్న బీజేపీ

- 100 సంవత్సరాల చరిత్ర చెప్పేందుకే ముగింపు సభ
- భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన పార్టీ సీపీఐ
- ప్రచార జాతాలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం





జాతాకు స్వాగతం పలుకుతున్న నాయకులు, మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సత్యం

నేలకొండపల్లి, నవంబరు21 (ఆంధ్రజ్యోతి): దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ బీజేపీ నాశనం చేస్తున్నదని, దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరిగిపోతున్నదని సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విమర్శించారు. సీపీఐ వందేళ్ల కల ముగింపు సభ విజయవంతానికి జరుగుతున్న ప్రచారంలో భాగంగా ప్రచారజాతా గురువారం నేలకొండపల్లికి చేరింది. జిల్లా సరిహద్దు పైనంపల్లివద్ద కర్నాటి భానుప్రసాద్, బాగం హేమంతరావు నాయకత్వంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు స్వాగతం పలికారు. ప్రచారజాతా నేలకొండపల్లికి చేరిన అనంతరం పీఎస్సార్ సెంటర్లో జరిగిన సభలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ బ్రిటీష్ వాళ్లకు ఎదురొడ్డి పోరాడి దేశానికి సంపూర్ణస్వాతంత్ర్యం కావాలని మొదటగా పోరాడిన పార్టీ సీపీఐ అన్నారు. దేశంలో భూస్వాములకు తెలంగాణలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడింది సీపీఐ అన్నారు. దేశంలో జరిగిన ఎన్నో చారిత్రాత్మక పోరాటాలకు నేతృత్వం వహించింది సీపీఐ అన్నారు. దేశం కోసం బీజేపీ ఏనాడూ పోరాడలేదని, ఏ బీజేపీ నాయకుడు స్వాతంత్ర్య పోరాటంలో జైలుకు వెళ్ళలేదని అన్నారు. కానీ దేశభక్తి ఒక్క బీజేపీకే ఉందన్నట్లు మాట్లాడరన్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ ఆదివాసీలను, మావోయిస్టులను జైళ్లలో పెడుతున్నారని, ఎన్‌కౌంటర్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మంలో డిసెంబరు26న జరుగనున్న పార్టీ వందేళ్ల ముగింపు సభ ప్రతీఒక్కరికీ ప్రేరణగా నిలవాలని, అందుకు సభను విజయవంతం చేయటానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని సత్యం పిలుపునిచ్చారు. తొలుత కర్నాటి కృష్ణయ్య స్థూపం వద్ద పూలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రకార్యవర్గ సభ్యుడు బాల నర్సింహా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లాకార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్, మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, కౌన్సిల్ సభ్యులు కర్నాటి నళిని, కనకబండి సీతారాములు, పాలపాటి అశోక్, బాగం నర్సింహారావు, పోలంపల్లి నారాయణ, తోట రామాంజనేయులు, తమ్మిశెట్టి మమత పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్టులో ఆరెగూడెం పాఠశాలకు ప్రథమ బహుమతి

నేలకొండపల్లి, నవంబరు21(ఆంధ్రజ్యోతి): జనవిజ్ఞానవేదిక, మండలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెకుముకి టాలెంట్ టెస్టును మండల విద్యాధికారి బాలిన చలపతిరావు ప్రారంభించారు. మండలవ్యాప్తంగా మొత్తం 17 ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఆరెగూడెం ఉన్నత పాఠశాలకు ప్రథమ బహుమతి రాగా, నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నతపాఠశాల ద్వితీయ బహుమతి గెలుచుకోగా, గురుకుల పాఠశాల విద్యార్థులు తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. ప్రైవేటు పాఠశాలల విభాగంలో నేలకొండపల్లి గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్ ప్రథమ బహుమతిని, కొత్తకొత్తూరు ఎస్ఎఫ్ఎస్ ద్వితీయ బహుమతి, చైతన్య భారతి, చెర్వుమాధారం తృతీయ బహుమతిని గెలుచుకున్నాయి. విజేతలకు ఎంఈఓ చలపతిరావు బహుమతులను అందచేసారు. కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగార్జున, భాస్కరరెడ్డి జిల్లా బాధ్యులు వెంకటేశ్వర్లు, రవి, వెంకటయ్య, జయరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈవో చలపతిరావు

జిల్లా కోర్టులో వనజీవి బయోపిక్ చిత్రీకరణ

ఖమ్మంలీగల్ నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): వనజీవి రామయ్య జీవిత చరిత్రను సినిమా రూపంలో తెరకెక్కించే క్రమంలో భాగంగా శుక్రవారం జిల్లాకోర్టు ఆవరణలో చిత్రీకరణ జరిగింది. జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.రాజగోపాల్, నటుడు బ్రహ్మాజీ తో కలిసి మొక్కను నాటారు. ఈ సందర్భంగా వనజీవి రామయ్య జిల్లాలో లక్షల సంఖ్యలో నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా మారి నీడనిస్తూ సేవలందిస్తున్నాయని ఆయన చేసిన గొప్ప కార్యక్రమాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు, కార్యదర్శి దిలీప్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



కోర్టుఆవరణలో మొక్కను నాటుతున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి రాజగోపాల్, నటుడు బ్రహ్మాజీ

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

టీడబ్ల్యూజే ఎఫ్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్‌కు వినతి

ఖమ్మంఅర్బన్ నవంబరు21(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీడబ్ల్యూజే ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ టి.శ్రీనివాసరెడ్డికి ప్రతినిధి బృందం వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం కొత్త నిబంధనలు రూపొందించి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపరిష్కరించాలని కోరారు. ఖమ్మం తోపాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులను హైదరాబాద్ నిమ్స్ మినహా మిగతా ప్రైవేటు ఆసుపత్రులలో గౌరవించటం లేదన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు కొత్తహెల్త్‌కార్డులు రూపొందిస్తున్నందున వాటిని జర్నలిస్టులకు వర్తింప చేయాలన్నారు. కాంట్రిబ్యూషన్ కూడా ప్రభుత్వమే భరించాలని కోరారు. కొత్త అక్రిడేషన్లను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు, కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు సాతుపాటి రామయ్య, బోయినపల్లి అంజయ్య, నాయకులు కందికొండ శ్రీనివాస్, చేబ్రోలు నారాయణ, షరీఫ్, మందా సత్యానందం పాల్గొన్నారు.



నిరాశ్రయులకు ఆశ్రయం

- నగరంలో కేఎంసీ, మెప్మా సర్వే
- 65మంది గుర్తింపు
- సదుపాయాలకు కార్యాచరణ

ఖమ్మంకార్పొరేషన్, నవంబరు21(ఆంధ్రజ్యోతి): నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించేందుకు నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య కార్యచరణ చేశారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, మెప్మా టీఎంసీ గుడిపూడిసుజాతరాణి ఆధ్వర్యంలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు,పారిశుధ్య సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.నగరంలో రాత్రి 8గంటల నుంచి 12గంటల వరకు సర్వే నిర్వహించారు.రైల్వేస్టేషన్,పాతబస్టాండ్, కొత్త బస్టాండ్, ఎన్‌టీఆర్‌సర్కిల్, వైరారోడు, బైపాస్ రోడ్లులో రహదారి పక్కన నిరాశ్రయులను గుర్తించారు.మొత్తం65 మంది వరకు నమోదు జరిగారు. వారిలో కొంతమందిని తక్షణం స్వచ్ఛంద సంస్థలకు తరలించారు. మిగిలిన వారిని ప్రత్యేకంగా సౌకర్యాలు కల్పించేందుకు కార్యచరణ చేశారు. సర్వేలో మెప్మా సీవోలు షేక్ సల్మా,గోష్యాజి ఉపేంద్రమ్మ,చిలకా ద్రౌపది, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు పాల్గొన్నారు.



సర్వేలో పాల్గొన్న అధికారులు



సర్వే నిర్వహిస్తున్న అధికారి

కల్లూరు ఏసీపీగా యాదవ్‌వసుంధర ఫౌరేబీ

సత్తుపల్లి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): కల్లూరు ఏసీపీగా యాదవ్ వసుంధర ఫౌరేబీ నియమితులయ్యారు. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం కొంతమంది పోలీస్ అధికారులను బదిలీలు, నియామకాలు చేస్తూ ఉత్తర్యులు జారీచేసింది. తెలంగాణ పోలీస్ ప్రత్యేక దళాల విభాగం (గ్రేహౌండ్స్)లో ఏఎస్పీగా పనిచేస్తున్న యాదవ్ వసుంధర ఫౌరేబీ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇన్నేళ్లపాటు కల్లూరు ఏసీపీగా పనిచేసిన అనిశెట్టి రఘు బదిలీ అయ్యారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మధిరరూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మధిర సహకార సంఘంఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలుకేంద్రాన్ని శుక్రవారం వ్యవసాయమార్కెట్ చైర్మన్ బడారు నరసింహారావు సొసైటీ అధ్యక్షుడు బిక్కి కృష్ణప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు.

కల్లూరు ఏసీపీగా యాదవ్‌వసుంధర ఫౌరేబీ



సత్తుపల్లి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): కల్లూరు ఏసీపీగా యాదవ్ వసుంధర ఫౌరేబీ నియమితులయ్యారు. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం కొంతమంది పోలీస్ అధికారులను బదిలీలు, నియామకాలు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. తెలంగాణ పోలీస్ ప్రత్యేక దళాల విభాగం (గ్రేహౌండ్స్)లో ఏఎస్పీగా పనిచేస్తున్న యాదవ్ వసుంధర ఫౌరేబీ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇన్నేళ్లపాటు కల్లూరు ఏసీపీగా పనిచేసిన అనిశెట్టి రఘు బదిలీ అయ్యారు.

భట్టి పర్యటనను విజయవంతం చేయాలి

» ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): వైరా నియోజకవర్గ కేంద్రంలో శనివారం రూ.200కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తున్నారని డిప్యూటీ సీఎం పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగే బహిరంగ సభస్థలి ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. దీంతోపాటు విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రముఖ ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు కార్పొరేటర్ స్థాయి విద్యను అందించేందుకు ప్రత్యేకనిధులు కేటాయించిందని తెలిపారు.



సభస్థలి ఏర్పట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

డిప్యూటీ సీఎం సభను విజయవంతం చేసేందకు నియోజకవర్గం వ్యాప్తింగా గురుకుల పాఠశాలలు, కళాశాలలు నుంచి పది వేల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులలు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, పీపీసీ ప్రధానకార్యదర్శి నూతి సత్యనారాణ, జిల్లా నాయకులు బొర్ర రాజశేఖర్, కట్ల రంగరావు, వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గన్ని సంచులు అందక అన్నదాతల అవస్థలు

» సరిపడా సంచుల ఏర్పాటుకు రైతుల వేడుకోలు

కల్లూరు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): కల్లూరు పీఏసీఎస్ పరిధిలో గల ధాన్యం కేంద్రంలో గన్ని సంచులు అందక పలువురు రైతులు అవస్థలు పడుతున్నారు. శుక్రవారం కల్లూరు ప్రాథమిక విశాల సహకార పరపతి సంఘం కార్యాలయంలో పలువురు రైతులు గన్ని సంచుల కోసం ఎదురూ చూడగా కొదరికి మాత్రమే మాత్రమే అందగా మిగత రైతులు నిరాశ చెందారు. ఈ సొసైటీ పరిధిలో గల ఖాన్‌ఖాన్‌పేట ధాన్యం కొనుగోలు కేంద్రంలో గత వారం రోజుల క్రితం నుంచి ధాన్యాన్ని అమ్మేందుకు రైతలు ట్రక్కుల్లో తెచ్చి అరబెట్టారు. కాగా ఎఫ్‌సీఐ నిబంధనల ప్రకారమే ధాన్యంలో తేమ శాతం రాగా రైతులు తమ ధాన్యాన్ని అమ్మేందుకు సిద్ధమయ్యారు. కానీ ఈ సమయంలో ధాన్యాన్ని కాంటా వేయాలంటే గన్ని సంచులు అవసరం ఎంతగానో ఉంది. జిల్లా అధికారులు అరకొరగా సంచులు పంపడంతో ఇక్కడ రైతులకు అవి సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం కల్లూరు సొసైటీ కార్యాలయంలో కేవలం 5 వేల గన్ని సంచులు మాత్రమే సరఫరా చేశారు. వాస్తవంగా ఖాన్‌ఖాన్‌పేట ధాన్యం కేంద్రంలో 20 వేలకు పైగా సంచుల డిమాండు ఉందని బాధిత రైతులు చెప్తున్నారు. సొసైటీ కార్యాలయంలో ఉదయం నుంచి గన్ని సంచులు అందక పడిగాపులు పడ్డారు. అరకొరగా సంచులు రాగా బాధిత రైతలు క్యూలైన్లో ఉండి వాటి కోసం ఎగపడ్డారు. కొనుగోలు కేంద్రాల పరిధిలో ఆరబెట్టిన ధాన్యం రాశులు తేమ శాతం తగ్గడంతో ఒకే సారి రైతులు సంచుల కోసం ఎగబడగా అందరూ ఇబ్బందులు పడాల్సి వచ్చింది. అంతిమంగా తమ భూముల ఆధార పత్రాలు వెంట తీసుకుని గన్ని సంచుల కోసం సొసైటీ కార్యాలయానికి రాగా చివరకు అరకొరగా సంచులు అందడంతో పలువురు రైతులు నిరాశ చెందారు. ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి ఖాన్ ఖాన్‌పేట కేంద్రంలో అవసరమైన మేరకు గన్ని సంచులు సరఫరా చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.



గన్ని సంచుల కోసం ధ్రువీకరణ పత్రాలతో క్యూలైన్లో నిరీక్షిస్తున్న రైతులు

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

ఏన్కూరు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఖమ్మంజిల్లా ట్రైబల్ మీట్ పాల్వంచ కిన్నెరసానిలో జరిగిన జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో మూలపోచారం గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభచాటి రాష్ట్రస్థాయికి 9మంది ఎంపికయ్యారు. అండర్ 17కబడ్డీలో బి.మున్నా, కె. దేవ, బి.మహేందర్, అండర్ 14కబడ్డీలో బి.అఖిలాష్, బి.ప్రసాద్, ఆర్‌కృష్ణ మణికంఠ; అండర్17 వాలీబాల్‌లో బి.నందుకుమార్ అండర్ 17చెస్‌లో ఎస్.విజయ్, క్యారంబోర్డులో బి.వేణుగోపాల్, లాంగ్‌జంప్‌లో కే.దేవ 100మీటర్ల పరుగులో బి.నందుకుమార్ ఎంపికయ్యారు. ఎంపికయిన విద్యార్థులను శుక్రవారం హెచ్‌ఎం జి.నాగరాజు, సీనియర్ ఉపాధ్యాయులు డీఎస్ నాగేశ్వరరావు, పీఈటీ అజ్మీర సుస్మిత, ఉపాధ్యాయులు బి.శోభన్, బి.సింగ్యా, బి.రవి, వి.రమేష్, జే.నాగేశ్వరరావు, యంచదర్‌రావు, డి.వెంకటరమణ, హరియానాయక్, ఉష్మశీ, శ్రీనివాస్, శ్యామల, సౌందర్యలు పాల్గొన్నారు.

దశాబ్దాలుగా రోడ్డు సౌకర్యం లేక రైతుల అవస్థలు

» పంటలు ఇంటికి చేర్చుకునే మార్గం ఎలా?

» రోడ్డు వేయాలని వేడుకోలు

బోనకల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): తరాలు మారిన తలరాతలు మారని దైన్యం వారిది. రెక్కాడితే గాని డొక్కాడాని కుటుంబాలు కావడంతో ఆశలన్ని తమకున్న కొద్దిపాటి భూతల్లి పైనే పెట్టుకున్నారు. ప్రతి ఏటా పొలాల్లో వరి పంటలు సాగు చేస్తున్న క్రమంలో పండించిన పంటలు ఇంటికి చేర్చుకునేందుకు వారు పడుతున్న బాదలు వర్ణనాతీతం. నేటి ప్రజా ప్రభుత్వంలో అపర భగీరదుడిగా పేరున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టీ విక్రమార్క శనివారం బోనకల్‌లో పర్యటిస్తున్నందున తమ బాధలను తీర్చాలని, పొలాల నడుమ రోడ్డు సౌకర్యం కల్పించాలని రైతులు వేడుకుంటున్నారు. బోనకల్‌లో ఇందిరా డెయిరీ నిర్మించే భూమికి దిగువన కొన్ని ప్రభుత్వ భూములను గతంలో పేదలకు పంపిణీ చేశారు. దాదాపు 100 ఎకరాల భూముల్లో దళితులు వరి పంటలను సాగు చేస్తుండగా, మరో వంద ఎకరాల పట్టా భూముల్లో మెట్ట పంటలను బలహీన వర్గాల రైతులు సాగు చేస్తున్నారు. పొలాల నడుమ వాగు ప్రవహిస్తుండటంతో నీళ్ల నిలిచి రహదారి మార్గం నడిచేందుకు సైతం వీలు లేకుండా ఉంది. దళితుల



రైతులు పొలాలకు వెళ్లలేని విధంగా ఉన్న రహదారి

పొలాల నడుమ దాదాపు 1.5 కిలోమీటర్ల దూరం ఉన్న రహదారికి పలుసార్లు ఉపాధి పథకం కింద రెండు వైపుల ఫార్మేషన్ పనులు చేశారు. కాని నీళ్ల ఆగేచోట కల్వర్టులు నిర్మించి మెటల్ రోడ్డు వేస్తే రహదారి పై ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగించే వీలుంటుంది. రోడ్డు మార్గం సక్రమంగా లేక కొందరు రైతులు విరక్తితో పంటలు వేయటం లేదు. తమ ఇబ్బందులను గుర్తించి అభివృద్ధి ప్రదాతగా ముమ్మరంగా రోడ్లు వేయిస్తున్న డిప్యూటీ సీఎం భట్టీ తమ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

పంట ఇంటికి చేర్చుకోవడానికి అవస్థలు పడుతున్నాం

రైతు, అంతోటి వెంకటేశ్వర్లు, బోనకల్.

తమ పొలాల నడుమ రోడ్డు సౌకర్యం సక్రమంగా లేక పంట ఇంటికి చేర్చుకోవడానికి నానా అవస్థలు పడుతున్నాం. బడుగు, బలహీన వర్గాలకు చెందిన రైతుల పొలాలే ఎక్కువగా ఈ మార్గంలో ఉన్నాయి. నూతనంగా రోడ్డు వేసేందుకు నిధులు మంజూరి కోసం ఎదురు చూస్తున్నాం.

నూతనంగా రోడ్డు వేస్తే తమ బాధలు తప్పుతాయి

రైతు, అంతోటి తిరుపతిరావు, బోనకల్

తమ పొలాల నడుమ నూతనంగా రోడ్డు వేస్తే తమ బాధలు తొలిగిపోతాయి. ఏళ్ల తరబడి రోడ్డు సౌకర్యం లేక పంటల సాగు కొరకు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. పంట పండిన తరువాత ఇంటికి తెచ్చుకోవడం పెద్ద సమస్యగా మారింది.

ఎస్సీ కాలనీల అభివృద్ధికి కృషి

చింతకాని, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): మండలంలో ఎస్సీ కాలనీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పార్టీ మండల అధ్యక్షుడు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు అన్నారు. గ్రామాల్లో ఎస్సీ కాలనీలో అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా మార్చేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తుందని అందులో భాగంగా డిప్యూటీ సీఎం చొరవతో మండల పరిధిలోని 15 గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ 6.35 కోట్లు విడుదల చేసిందన్నారు. గతంలో ప్రకటించిన 4 కోట్లకు ఇది అదనమని, మొత్తం మండలానికి సుమారు రూ.10 కోట్లు మంజూరి చేశారన్నారు.ఈసందర్భంగా కమిటీ సభ్యులు భట్టికి కృతజ్ఞతలు తెలిపారు.

కారేపల్లిలో పడిపూజ

కారేపల్లి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కారేపల్లి క్రాస్‌రోడ్డులో అయ్యప్పస్వామికి స్వామి భక్తులు అభిషేకాలు చేశారు. పుచ్చాకాయల శ్రీనివాస్‌రావు ఇంట్లో ఏర్పాటు చేసిన పడిపూజ కార్యక్రమంలో భాగంగా స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కారేపల్లి క్రాస్‌రోడ్డులో అయ్యప్ప స్వామి నగర సంకీర్తనలతో మారుమోగింది. గురుస్వామి మంద్రు పుల్లయ్య, ఉప్పవెంకన్న,పిప్పిళ్ల శ్రీను, వై.ప్రభాకర్ తదితరుల ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పుచ్చాకాయలకృష్ణ, వడ్డే వెంకటయ్య, పుచ్చాకాయల వెంకటకృష్ణ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



చెకుముకి టాలెంట్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ

బోనకల్/ఏన్కూరు/మధిరరూరల్/తల్లాడ, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): పలు పాఠశాలల్లో శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముఖి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బోనకల్‌లో ఎంఈవో దామాల పుల్లయ్య మాట్లాడుతూ టాలెంట్ టెస్టులు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. అలాగే మూఢనమ్మకాల తరిమివేతలో సైన్సు దేకీలకపాత్రని జన విజ్ఞాన వేదిక మధిర మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. విజయ్‌కుమార్,అజ్మీర రవి అన్నారు.



బోనకల్‌లో సర్టిఫికెట్స్ అందజేస్తున్న ఎంఈవో దామాల పుల్లయ్య



ఏన్కూరు టాలెంట్ టెస్టులో ప్రతిభచాటిన విద్యార్థులు వీరే



మధిరలో టెస్టులో పాల్గొన్న విద్యార్థులు



తల్లాడలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

అనుకూలించని వ్యవసాయ సీజన్

» ధాన్యం దిగుబడి తగ్గుదల » కౌలు రైతుల విలవిల

కల్లూరు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది వానాకాల సీజన్‌లో వాతవరణం అనుకూలించక పోవడంతో వరి పంట దిగుబడి ఆశాజనకంగా లేదు. వాతవరణం అనుకూలంగా ఉంటే వరి సాగులో ఎకరానికి సగటున ప్రతి ఏడాది 35 నుంచి 40 బస్తాల ధాన్యం దిగుబడి రాగా రైతులు సంబరపడేవారు. అందుకు భిన్నంగా ఈ ఏడాది వ్యవసాయ సీజన్ వరి సాగును గమనిస్తే వరి నాట్లు వేసినప్పటి నుంచి జూలై నెల నుంచి నవంబరు నెల మొదటి వారం వరకు ఎడతెరపి లేని వర్షాలతో వరి పైరుకు ఎండు తెగులు, అగ్గి తెగులు వంటి చీడపీడలు సోకి వరి దుబ్బులు కంకిపాలు పోసుకోని పరిస్థితి. ఇలా ఒక వైపు దిగుబడి తగ్గగా, మరో వైపున వరి కోతలకు వచ్చిన సమయంలో తుఫాన్‌లు రాకతో వరి పంట నేల కొరిగి తడిసింది. దీంతో వరి పైరుకు తీరని నష్టం జరిగింది. ఇక ఎకరాకి సగటున పెట్టుబడులు రూ. 30వేల వరకు కాగా ప్రతి ఏడాది 40 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చేది. అందుకు భిన్నంగా ఈ ఏడాది కేవలం 20 బస్తాలు ధాన్యం దిగుబడి రావడంతో ఈ ప్రాంత రైతులు నిరాశ చెందుతున్నారు. ప్రభుత్వం తరుపున బస్తాకు రూ.500 బోనస్ అందించడంతో రైతులకు కొంత వరకు ఉపశమనం కలిగిందిని చెప్పవచ్చు.

పెట్టుబడులు రాక కౌలు రైతుల విలవిల

ఈ ఏడాది వానకాల సీజన్ వరి సాగు అనుకూలించక కౌలు రైతులు తీవ్రంగా నష్ట పోయారు. ఎకరానికి సగటున రూ. 30 వేల వరకు పెట్టుబడులు కాగా, భూమి యాజమానికి ఎకరాకి 10 బస్తాల ధాన్యం కౌలు బాబతు చెల్లించారు. మిగిలిన 10 బస్తాలు పెట్టుబడులకు అంతంత మాత్రంగా సరిపడినాయి. ఇక సదరు కౌలు రైతుల శ్రమకు తగ్గ ఫలితం దక్కక తీవ్రమైన నిరాశకు గురియైతు కంట తడిపెట్టాల్సిన పరిస్థితి దాపురించింది. ఈ వానకాలం సీజన్ మొదటి పంట వరి సాగు ఈ ప్రాంత రైతులకు చేదు అనుభవాన్ని మిగిలించింది. వరి పొలాల అసలు యాజమానులు మాత్రం కౌలు ఒప్పదంలో ఒక బస్తా కూడా తగ్గించేది లేదని చెప్పటంతో బాధిత కౌలు రైతులు కంట తడిపెడుతున్నారు. పెట్టిన పెట్టుబడులు సరిగ్గా పూడక ఒక వైపు, మరో వైపున కౌలు బాబతు ధాన్యం ఇవ్వలేక బాధిత రైతులు పుట్టెడు దుఖంతో మిగిలి పోయారు.



వానకాల సీజన్‌లో దిగుబడి తగ్గిన ధాన్యం రాశుల్లో నిరాశతో రైతులు

కౌలు రైతు శ్రమకు దక్కని ఫలితం

బోబోలు లక్ష్మణరావు, కౌలు రైతు పుల్లయ్యబంజర



కౌలు రైతులకు ఈ ఏడాది వ్యసాయ సీజన్‌లో శ్రమకు తగ్గ ఫలితం దక్కని పరిస్థితి. తాను ఆరు ఎకరాలకు కౌలుకు తీసుకోగా పెట్టిన పెట్టుబడులు రాక తీవ్రంగా నష్ట పోయాం. భూయాజమానులకు కూడా కౌలు బాబతు 10 బస్తాల ధాన్యం ఇవ్వలేక పోతున్నాం. వాతవరణం అనుకూలించక వరి సాగులో పెట్టుబడులు పెరిగినాయి. వ్యసాయంలో ఆరుగాలం కష్టపడిన శ్రమకు తగ్గ ఫలితం దక్కని పరిస్థితి. ఇలా కల్లూరు మండలంలో ఎక్కువ శాతం వరి సాగుతో కౌలు రైతులు ముందుకు వస్తున్నారు. ప్రతి ఏడాది వ్యవసాయ సీజన్ అనుకూలంగా ఉండటంతో కౌలు రైతులకు మేలు జరిగేది. ఈ వానాకాల సీజన్ మాత్రం నిరాశ మిగిలించింది. ఇలాంటి వాతవరణ పరిస్థితి ఎదురైతే తాము వ్యవసాయం చేయటం కష్టమే.

స్థానిక సంస్థల ఎన్నికలల్లో సత్తాచాటుతాం: నెల్లూరు

సత్తుపల్లిరూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికలల్లో సత్తాచాటుతామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ నగర్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి క్షేత్రస్థాయిలో చాలా వ్యతిరేకత ఉందని, దాని వల్లే ఇన్నిరోజులు ఏదో ఒక పేరుతో ఎన్నికలు జరపకుండా తాత్సారం చేసిందని, చివరికి హైకోర్టు మొట్టికాయలు వేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో స్థానిక సంస్థలు నిర్వహిస్తామని చెబుతుందన్నారు. నాయుడు రాఘవరావు, భాస్కర్ల వీరంరాజు, సుదర్శన్‌మిత్రా, పాల నాగసురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మధిరరూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మధిర సహకార సంఘంఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలుకేంద్రాన్ని శుక్రవారం వ్యవసాయమార్కెట్ చైర్మన్ బడారు నరసింహారావు ,సొసైటీ అధ్యక్షుడు బిక్కి కృష్ణప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. రైతుల అహర్నిశలు కష్టపడి పండించినప్రతిగింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. తహసీల్దార్ రాంబాబు, ఏవో సాయిదీక్షిత్, ఏఈవో అమృత, సొసైటీ సీఈవో దామ శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్‌చైర్మన్ అయిలూరి సత్యనారాయణరెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిర్యాల రమణగుప్తా, , ఏఎంసీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, షేక్ షన్ను, వేల్పుల చెంచయ్య తదితరులుపాల్గొన్నారు.

వైరాలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

వైరా నవంబరు21(ఆంధ్రజ్యోతి): ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం శుక్రవారం వైరాలోని మత్స్య విత్తన కేంద్రంలో ఘనంగా జరుగపుకున్నారు. ఈ కార్యక్రమం మత్స్యకారుల సంఘం ప్రెసిడెంట్ మామిడి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో జరిగగా కార్యక్రమంలో ముఖ్యఅధిధి జిల్లా మత్స్యశాఖ జిల్లా అధికారి జి.శివప్రసాద్ పాల్గొని మాట్లాడారు. మత్స్యకారులు తమ సంపదను పెంచుకుంటు బలోపేతం కావాలన్నారు. చేపల ఉత్పత్తిని పెంచేవిధంగా పర్టిలైజర్స్ వాడి భూసారం పెంచాలని, దీంతో అధిక దిగుబడి సాధించగలమన్నారు. కార్యక్రమంలో బెనర్జి రాజేష్, వెంకటరమణ, నరిసింహరావు పాల్గొన్నారు.

రెండు బైక్‌లు ఢీ.. ఇద్దరికి గాయాలు

బోనకల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రావినూతల సమీపంలో శుక్రవారం రెండు బైక్‌లు పరస్పరం ఢీ కొన్న సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే మధిర మండలం మాటూరుకు చెందిన కంచపోగు మనోజ్ ద్వి చక్ర వాహనం పై ఖమ్మం నుంచి తన గ్రామానికి వస్తున్నాడు. ఈ క్రమంలో మిరియాల మధు బైక్ పై రావినూతల వైపుకు వస్తుండగా ఎదురెదురుగా వాహనాలు ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో ఇద్దరికి గాయాలు కాగా 108 సిబ్బంది కోట బాను సహేన్, మిథున్ చక్రవర్తిలు ప్రథమ చికిత్స చేసి వాహనం ద్వార ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మంత్రులను కలిసిన ఎమ్మెల్యే రాగమయి

» రూ.3.10కోట్ల పనులకు ప్రతిపాదనలు

సత్తుపల్లి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిమిత్తం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి శుక్రవారం కలిశారు. రాష్ట్ర రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి నియోజకవర్గంలోని ఆర్టీసీ బస్టాండ్ల అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనకు రూ.1.90కోట్ల పనులకు ప్రతిపాదనలను అందించగా సానుకూలంగా స్పందించిన మంత్రి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి ఎమ్మెల్యే ఈ సందర్భంగా రైతులు సమస్యలతో పాటు పత్తి, ధాన్యం కొనుగోళ్లపై చర్చించినట్లు తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ఎంపీపీఎస్, యూపీఎస్ పాఠశాలల్లో క్రీడాసామిగ్రి కోసం రూ.1.20కోట్లకు ప్రతిపాదనలు అందించగా మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

చదువుతో పాటు క్రమశిక్షణ అలవరచుకోవాలి

సత్తుపల్లిరూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు చక్కటి క్రమశిక్షణ అలవరచుకోవాలని 15వ బెటాలియన్ అదనపు కమాండెంట్ అంజయ్య అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం సత్తుపల్లిలో మండలస్థాయిలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలకు చెకుముకి ప్రతిభా పరీక్షలు నిర్వహించగా ఎంఈఓ నక్కా రాజేశ్వరరావుతో కలిసి విజేతలకు బహుమతులను అందజేశారు. సమాజంలో మూఢనమ్మకాలను రూపుమాపేందుకు జనవిజ్ఞానవేదిక చేస్తున్న కృషిని వారు అభినందించారు. ప్రయివేట్ పాఠశాలల విభాగంలో వరుసగా మూడు స్థానాల్లో వాణీ విద్యాలయం, టాలెంట్‌స్కూల్, విశ్వశాంతి విద్యాలయం, ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జడ్పీహెచ్‌ఎస్ బాలికల (అయ్యగారిపేట) పాఠశాల, జడ్పీహెచ్‌ఎస్ సత్తుపల్లి పాఠశాల, జీహెచ్‌ఎస్ అయ్యగారిపేట పాఠశాల, రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో టీఎంఆర్‌ఎస్ సత్తుపల్లి, బాయ్స్ ప్రథమ స్థానం పొందారు. కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర బాధ్యులు ఎల్వీ.రెడ్డి, టీ.ప్రసాద్, కంబంపాటి వెంకటేష్, జే.మురళీమోహన్‌తో పాటు ప్రయివేట్ సంస్థల నిర్వహకులు పాల్గొన్నారు.

సామినేని హత్య నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

బోనకల్, నవంబరు 21(ఆంధ్ర్యజ్యోతి): సామినేని రామారావు హత్య కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఆ పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హత్య జరిగి 22 రోజులు గడిచినా ఇంత వరకు నిందితులను అరెస్టు చేయక పోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. సామినేని కుటుంబానికి న్యాయం జరగాలని, దోషులను వెంటనే పోలీసులు పట్టుకోవాలన్న డిమాండ్‌తో ఈ నెల 25వ తేదిన జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాకు నియోజకవర్గం నుంచి సీపీఎం నాయకులు, కార్యకర్తలు అదిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ సత్తా చాటేందుకు తగు ప్రణాళికలను రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలకు దిగుతామన్నారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, జిల్లా, మండల నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, కిలారు సురేష్, గుగులోతు నరేష్ పాల్గొన్నారు.

సీపీఐ ప్రజా ఉద్యమాల పార్టీ

» ఎర్రజెండా.. పేదవాడి గుండె చప్పుడు

కొణిజర్ల, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలకు నాంది పలికింది భారత కమ్యూనిస్టు పార్టీ అని, వంద సంవత్సరాలు సుదీర్ఘంగా పోరాడుతూ ప్రజా ఉద్యమపార్టీగా నిలిచిందని ఎమ్మెల్సీ నల్లికంటి సత్యం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాలనర్సింహ తెలిపారు. సీపీఐ ప్రచారజాత శుక్రవారం మండలానికి చేరిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. తనికెళ్ళలో గడల సీతారామయ్య స్థూపానికి, కొణిజర్లలో దొండపాటి వెంకయ్య స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొణిజర్లలో వారు మాట్లాడుతూ.. అనేక పోరాటాలకు, ఉద్యమాలకు నాయకత్వం వహించి సమరశీలపోరాటాలు చేసిన ఘన చరిత్ర సీపీఐకి ఉందని ఆయన గుర్తు చేశారు. దేశ స్వాతంత్రం తర్వాత భూస్వాములకు, దొరలకు, నిజాంనవాబులకు వ్యతిరేకంగా సామాన్యప్రజల కోసం అనేక ఉద్యమాలు చేసినది భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. వంద సంవత్సరాలు ప్రజల కోసం పోరాటాలు నిర్వహించిన సందర్భంగా సీపీఐ శతజయంతి ముగింపుసభ శనివారం ఖమ్మంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ ముగింపు సభతో ఎవరైతే కమ్యూనిస్టులను చిన్న చూపు చూస్తున్నారో వారికి సరైన సమాధానం చెప్పుతామని అన్నారు. కమ్యూనిస్టుల ఉద్యమాలు ఫలితంగా అనేక చట్టాలు అమలు చేశారని గుర్తు చేశారు. దేశంలో బీజేపి ప్రజావ్యతిరేకంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని, లేకపోతే గత ప్రభుత్వానికి పట్టినగతే పడుతుందన్నారు. ఎల్లప్పుడు పేదవాడి గుండె చప్పుడు ఎర్రజెండేనని స్పష్టంచేశారు. ప్రచారజాతలో ప్రజానాట్యమండలి నాయకులు శ్రీనివాస్‌తో పాటు జిల్లా కార్యదర్శి దండి సురేష్, జమ్ముల జితేందర్‌రెడ్డి, దొండపాటి రమేష్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పివిరావు, వైరా నియోజకవర్గ ఇన్‌చార్జీ యర్రాబాబు, మండల సహాయకార్యదర్శులు స్వర్ణ రమేష్, మునిగే కోటేశ్వరరావు, యాసా వెంకటేశ్వరరావు, సోమయ్య, గడల శ్రీను, పొట్లపల్లి సీతరాములు పాల్గొన్నారు.



ప్రచారజాతను స్వాగతిస్తున్న నాయకులు

వైరా మున్సిపాలిటీకి నిధులు కేటాయించాలి

» సీపీఎం నేత భూక్యా వీరభద్రం

వైరా నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): వైరా మున్సిపాలిటిలో అభివృద్ధి కోసం అవసరమైన నిధులు మంజూరుచేయాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. శుక్రవారం సీపీఎం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటి పరిధిలని బోడేపూడి కాలనీ సమస్యలపై పరిశీలన చేశారు. ప్రధానంగా 15రోజుల నుంచి వీధిలైట్లు వెలగక ప్రజలలు చీకట్లో మగ్గుతున్నారని కనీసం అధికారులు పట్టించుకోవడంలేదని.వీధిలైట్లు ఏర్పాటు చేయాలని స్థితిలో ఉందన్నారు. తక్షణమే అధికారులు వైరా మున్సిపాలిటిలో అవసరమైనా నిధులను మంజూరు చేయలని కోరారు. కార్యక్రమంలో సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, యనమద్ది రామకృష్ణ, వెల్పుల మైఖేల్, చిత్తోజి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వేతనాల మంజూరుకు కృషిచేస్తా

» ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

తల్లాడ, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ బిల్లులు, వేతనాలు మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. తల్లాడలో శుక్రవారం సీపీఐ జాతలో ఎమ్మెల్సీకి ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం అందించారు. గత ఏడాది నుంచి పెండింగ్ బిల్లులు, వేతనాలు, కోడిగుడ్ల బిల్లులు అందక మధ్యాహ్న భోజన కార్మికుల ఇబ్బందులు పడతూ అప్పుల భారంతో కుంగిపోతున్నామని మధ్యాహ్నకార్మికులు వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ.. తప్పనిసరిగా ముఖ్యమంత్రితో మాట్లాడి బిల్లులు వేతనాలను విడుదల చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, వేము రాంబాబు, దామాల దయాకరరావు మధ్యాహ్న భోజనపథకం వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వెంకటమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.